Bhavani Publication Trust https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు

The people's Verdict

తెలుగు జాతీయ దినపత్రిక

రిపోర్టర్లు కావలెను
అధునాతన సాంకేతికతతో..
ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు
మీ ముందుకు వచ్చిన
ప్రజా టెలివిజన్
యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు.
నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..
సంప్రదించండి: 8309979541, 9494659622
PRAJA TELEVISION The People's Favour
మా యూట్యూబ్ చానల్‌ను సపోర్ట్ చేయండి 8309979541
ప్రజా టెలివిజన్
తాజా వార్తలు, అప్‌డేట్, లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్

సంపుటి : 26 | సంచిక : 187 | హైదరాబాద్ | ఆదివారం 31 మే 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR

# మోటార్లకు మీటర్లు పెట్టం

## పెట్టినా.. ఫ్రీ కరెంట్ నిలిపేసినా ఎన్నికల్లో పోటీచేయం

బీఆర్ఎస్‌కు సీఎం రేవంత్‌రెడ్డి సవాల్

రైతులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందించేందుకే రైతు డిస్కం

ఖమ్మంలో ఎన్టీఆర్ విగ్రహం పెట్టింది బీఆర్ఎస్ నేత పువ్వాడ కాదా?

బీఆర్ఎస్ హయాంలో కమ్మ సంఘానికి 10 ఎకరాల భూమి ఇచ్చారు: సీఎం



**రైతులకు 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ అందించేందుకే రైతు డిస్కం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. శనివారం ఎంసీహెచ్ఆర్డీలో సీఎం రేవంత్‌రెడ్డి మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు. ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రభు త్వం ఉచితంగా అందిస్తున్న విద్యుత్ వినియోగాన్ని రైతు డిస్కంకు కనెక్ట్ చేస్తున్నా మని తెలిపారు.**

**హైదరాబాద్, మే 30 (ప్రజాతీర్పు):** 'మోటార్లకు మీటర్లు పెట్టినా, రైతులకు ఉచిత విద్యుత్ నిలిపివేసినా మేం ఎన్నికల్లో పోటీ చేయం. ఒకవేళ మోటార్లకు మీటర్లు పెట్టకపోయినా, ఉచిత విద్యుత్ కొనసాగించినా వచ్చే ఎన్నికల్లో పోటీ నుంచి బీఆర్ఎస్ తప్పుకుంటుందా?' అని బీఆర్ఎస్ పార్టీకి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. రాజకీయ లబ్ధి కోసం కేసీఆర్ రైతుల ముసుగులో లైఫ్ లైన్ కోసం ప్రయత్నిస్తున్నారని సీఎం మండిపడ్డారు. రైతులకు 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ అందించేందుకే రైతు డిస్కం ఏర్పాటుచేస్తున్నామని తెలిపారు. శనివారం ఎంసీహెచ్ఆర్డీలో సీఎం రేవంత్‌రెడ్డి మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు. ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రభు త్వం ఉచితంగా అందిస్తున్న విద్యుత్ వినియోగాన్ని రైతు డిస్కంకు కనెక్ట్ చేస్తున్నా మని, దేశంలోనే మొట్ట మొదటిసారిగా, ఎక్కడాలేని విధంగా రైతు డిస్కంను ఏర్పాటుచేశామని తెలిపారు. రైతు డిస్కం ఏర్పాటుతో జవాబుదారీతనం పెరుగుతుందని, ప్రభుత్వానికి అవసరాన్నిబట్టి తక్కువ ధరకే విద్యుత్ కొనుగోలుచేసే వెసులు బాటు కలుగుతుందని సీఎం స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం ఏడాదికి రూ. 70 వేల కోట్లు అప్పు చేస్తే.. రూ. 95 వేల కోట్ల అప్పు తీరుస్తున్నామని చెప్పారు. తమ ప్రభుత్వం తీరు స్తున్న అప్పులు గురించి హరీష్‌రావు ఎందు కు చెప్పడం లేదు అని ప్రశ్నించారు. తాము రూ. 54 వేల కోట్ల అప్పులు తీసుకుంటున్నామని ముందే చెప్పామని, ఎఫ్ఆర్‌బీఎం పరి ధి దాటి అప్పులు చేయడానికి అనుమతి లేదని సీఎం పేర్కొన్నారు.

**అబద్ధాల పునాదుల మీదనే..**

బీజేపీ, బీఆరెస్ అబద్ధాల పునాదులపై పార్టీలను బతికించు కోవాలని ప్రయత్నిస్తున్నాయని రేవంత రెడ్డి మండిపడ్డారు. 'కేంద్ర మంత్రికిషన్‌రెడ్డికి నేను ఒకటే చెప్పదలుచుకున్నా.. రైతు పండించిన ప్రతీ గింజను మా ప్రభుత్వం కొంటుంది. మేం కొంటున్నది ఎంత.. కేంద్రం కొనేది ఎంత..? కేవలం 32 శాతమే కేంద్రం కొంటోంది. కేంద్రం మద్దతు ధర నిర్ణయించడం వరకే.. ధాన్యం మాత్రం కొనడం లేదు. వరి, జొన్న, మొక్కజొన్నలు మొత్తం మా ప్రభుత్వం కొంటుంది. మేం కొన్న పంటలను కేంద్రం కొనాలి. కేంద్రం

- మిగతా 2వ పేజీలో



## తెలుగు రాష్ట్రాల్లో జూన్‌లోనూ వడగాడ్పులు!

తెలంగాణ, ఏపీలో లోటు వర్షపాతం నమోదయ్యే చాన్స్

కరువు పరిస్థితులు, తాగునీటి కొరత పెరిగే ప్రమాదం

సన్నద్ధత చర్యలు చేపట్టాలని వాతావరణ శాఖ అంచనా

న్యూఢిల్లీ: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో జూన్‌లోనూ వడగాడ్పుల రోజులు నమోదవుతాయని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) వెల్లడించింది. ఇరు రాష్ట్రాల్లోని చాలా ప్రాంతాల్లో సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు రికార్డవుతాయని అంచనా వేసింది. ఏపీతోపాటు యూపీ, హరియాణా, పంజాబ్, బిహార్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, గుజరాత్‌లలో సాధారణం కంటే

- మిగతా 2వ పేజీలో



## రైతన్నతో చెలగాటం

కాంగ్రెస్ ప్రభుత్వం, దళారుల మధ్య నలిగిపోతున్న అన్నదాత

సన్నబియ్యం కొనుగోలు చేసి దొడ్డుబియ్యం గాలికి..

అధ్వానంగా ధాన్యం సేకరణ

రైతు గోస-బీజేపీ భరోసా యాత్ర చేపట్టే వరకూ కదలని మంత్రులు: కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, మే 30 (ప్రజాతీర్పు):** రైతుల జీవితాలతో కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటమాడుతోందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. ప్రభు త్వం, దళారుల మధ్య రైతులు నలిగిపోతున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో అధ్వానంగా

- మిగతా 2వ పేజీలో



## ట్రంప్ గరం గరం

శాంతి ఒప్పందంపై సంతకానికి నిరాకరణ

ఇరాన్ యురేనియం నిల్వలు అప్పగించాలని మొండిపట్టు

వాషింగ్టన్, మే 30: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌తో శాంతి ఒప్పందంపై సంతకం చేసేందుకు నిరాకరించారు. ఇరాన్ ప్రతిపాదించిన నావిక దిగ్బంధం ఎత్తివేత, తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఆమోదించకుండానే ఆయన తాజాగా వైట్ హౌస్ సమావేశాన్ని ముగించారు. ఈ అంశంపై తన 'ట్రూత్ సోషల్' ద్వారా స్పందిస్తూ.. ఇరాన్ ఎప్పటికీ అణ్వాయుధాలను తయారు చేయబోమని తేల్చిచెప్పాల్సిందేనని, యురేనియం నిల్వలను సైతం తమకు అప్పగించాలని ఉద్ఘాటించారు. హోర్ముజ్ జలసంధి వద్ద ఎలాంటి ట్రాన్సిట్ ఫీజు వసూలు చేయకూడదని పేర్కొన్నారు. అంతకుముందు శాంతి ఒప్పందంపై తనదే పైచేయి అని, తనదే తుది

- మిగతా 2వ పేజీలో



## చిన్న కాంట్రాక్టర్లను చిదిమేశారు

డిక్లరేషన్లు, గ్యారెంటీలని అన్నివర్గాలను నట్టేట ముంచిన కాంగ్రెస్

చిన్న కాంట్రాక్టర్లకు ఇచ్చిన నిధులు, టెండర్లపై శ్వేతపత్రం ఇవ్వాలి

జీవో 17 రద్దయ్యే వరకు.. బడుగు బలహీన వర్గాలకు కాంట్రాక్టులు దక్కే వరకు పోరాటం ఆగదు.. 2028లో మన ప్రభుత్వమే వస్తుంది

50 వేల మందిని కాంట్రాక్టర్లుగా తీర్చిదిద్దుతాం

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

- 2లో

## జీహెచ్ఎంసీ లక్ష్యంగా రేవంత్ పావులు

### టీడీపీ ఓటు బ్యాంక్‌పై గురి

ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ అందుకోసమే..

నగరంలో సెటిలర్ల ఓట్లు కీలకం

ఎన్టీఆర్‌ను కీర్తిస్తే ఓట్లు పడతాయన్న వ్యూహం

**(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జీహెచ్ఎంసీ ఎన్నికలే లక్ష్యంగా రాజకీయ ఎత్తుగడలు వేస్తున్నారు. ఇప్పటికే జీహెచ్ఎంసీని ప్రక్షాళన చేసి మూడు భాగాలుగా విడగొట్టిన సీఎం రేవంత్‌రెడ్డి ఇక్కడ కనీసం రెండు చోట్ల సొంతంగా పాతబస్తీ పరిధి ఎంఐఎంతో కలిసి అధికారాన్ని హస్తగతం చేసుకునే దిశగా అడుగులు వేస్తున్నారు. ఇందులో భాగంగానే తాజాగా అమీర్‌పేట మైత్రివనం వద్ద ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం కేవలం ఒక విగ్రహావిష్కరణగా కాకుండా, రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల కోసం ఆయన వేసిన భారీ రాజకీయ స్కెచ్‌గా విశ్లేషకులు భావిస్తున్నారు. తెలంగాణ కాంగ్రెస్ ముఖ్యమంత్రిగా ఉండి, గతంలో ఎన్టీఆర్ తో ఉన్న ఉన్న కాంగ్రెస్ వైరం చరిత్రను పక్కన పెట్టి రేవంత్ రెడ్డి ఎన్టీఆర్ జపం చేయడం వెనుక బలమైన రాజకీయ కారణం ఉందని భావిస్తున్నారు.



గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఆంధ్ర ప్రాంతం నుంచి వలస వచ్చిన వారు, స్థానికంగా ఉన్న తెలుగుదేశం సానుభూతిపరులు నిర్ణయాత్మక శక్తిగా ఉన్నారు. ప్రస్తుతం తెలంగాణలో టీడీపీ క్రియాశీలక రాజకీయాలకు దూరంగా ఉండటంతో, ఆ పార్టీ కోర్ ఓట్ బ్యాంక్ అనాథగా మారింది. ఈ శూన్యాన్ని భర్తీ చేసి, ఆ ఓట్లను కాంగ్రెస్ ఖాతాలోకి మళ్లించడమే రేవంత్ అసలు లక్ష్యంగా చెబుతున్నారు. సాధారణంగా తెలుగుదేశం సానుభూతిపరులు మొదటి నుంచీ కాంగ్రెస్ వ్యతిరేక భావజాలంతో

- మిగతా 2వ పేజీలో

## హైడ్రా చర్యలు గర్హనీయం

కూకట్‌పల్లిలో కూల్చివేతల ప్రాంతాన్ని పునరుద్ధరించాల్సిందే

ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం

హైదరాబాద్: ఓ వైపు కోర్టు ఉత్తర్వులున్నప్పటికీ, మరోవైపు స్వయంగా ఇచ్చిన హామీకి విరుద్ధంగా రాత్రికి రాత్రి కూల్చివేతలు చేపట్టిన హైడ్రా తీరు గర్హనీయమని హైకోర్టు తప్పుబట్టింది. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కూకట్‌పల్లిలో సర్వే నం.1003 నుంచి 1006 వరకు ఉన్న 13.17 ఎకరాల స్థలం ఈనెల 25కు ముందు ఎలా ఉందో అలా పునరుద్ధరించాలంటూ పురపాలకశాఖ ముఖ్య కార్యదర్శి, కలెక్టర్, తహసీల్దార్‌లకు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈనెల 26 తెల్లవారు జామున 3.50 గంటలకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా కాంపౌండ్ ఫెన్సింగ్, సెక్యూరిటీ గదులు, ప్రవేశ ద్వారాలను కూల్చివేయడంతోపాటు యంత్రాలను, ఇతర పరికరాలను ధ్వంసం చేసి, విద్యుత్తు సరఫరాను నిలిపివేస్తూ హైకోర్టు ఉత్తర్వులను ఉల్లంఘించారంటూ

- మిగతా 2వ పేజీలో



## కర్ణాటక సీఎల్పీ నేతగా డీకే శివకుమార్

ఎమ్మెల్యే సిద్ధరామయ్య ప్రతిపాదించగా..

బలపరిచిన మరో ఎమ్మెల్యే పరమేశ్వర

వెంటనే మద్దతు తెలిపిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు

3న సీఎంగా డీకే ప్రమాణ స్వీకారం

- 2లో

# మోటార్లకు మీటర్లు పెట్టం

(మొదటి పేజీ తరువాయి)

కొనకపోవడం వల్లే రాష్ట్రంలో రైతు గోస పడు తున్నాడు. కేంద్రం కొనకపోతే బస్సులు వే సుకుని యాత్రలు చేసిన బీజేపీ నేతల ఇళ్లకు ట్రాక్టర్లపై వచ్చి ధాన్యం పోస్తాం' అని సీఎం రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. ఇప్పటికే 62 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని, తడిచిన ధాన్యం కూడా మద్దతు ధరకు కోనుగోలు చేశామని.. సన్న వడ్లకు బోనస్ ఇస్తామని సీఎం స్పష్టం చేశారు.

### మోదీ మహారాష్ట్రను ఒప్పించలేరా..

అంతర్రాష్ట్ర జల వివాదాలను ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు సహకార ధోరణితో పరిష్కరించుకోవలని ప్రధాని నరేంద్రమోదీ చెబుతున్నారని, అందుకే ప్రాణహిత ప్రాజెక్టుపై మహారాష్ట్ర సీఎంతో చర్చలకు ప్రయత్ని స్తున్నామని సీఎం తెలిపారు. తుమ్మిడిహట్టి కోసం కలిసి మాట్లాడటానికి మహారాష్ట్ర ము ఖ్యమంత్రి అపాయింట్‌మెంట్ కోరినా స్పం దించడంలేదన్నారు. పోలవరం కోసం 7 మండలాలను ఏపీకి ఇచ్చిన మోదీ తెలంగాణ కోసం మహారాష్ట్ర నుంచి అనుమ తు లు ఇప్పించలేరా..? అని సీఎం వ్యాఖ్యానించారు. అధికారంలో ఉండగా బీఆర్ఎస్ దోచుకుందన్నారు. స్టోన్ క్రషర్ల దగ్గర రూ. 50 లక్షలు వసూలు చేశారని, ఇదుల కుంట చెర్వు గురించి హరీష్‌రావు ఎందుకు మాట్లాడటం లేదని సీఎం ప్రశ్నించారు.

### 2034 వరకు రాష్ట్ర రాజకీయాల్లోనే..

తాను 2034 వరకు రాష్ట్ర రాజకీయాల్లోనే ఉంటానని సీఎం రేవంత్‌రెడ్డి పునరు ద్ఘాటించారు. పీసీసీ చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్, తనది విజయవంతమైన కాంబినేషన్ అని, తాము అన్ని ఎన్నికల్లో గెలిచామని, భ విష్యత్‌లోనూ విజయం సాధిస్తామని సీఎం ధీమా వ్యక్తం చేశారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పీసీసీ చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్‌కు మంచి పదవి రావొచ్చన్నా రు. ఎన్టీఆర్ విగ్రహం విషయంలో జరుతు న్న చర్చపై సీఎం రేవంత్‌రెడ్డి స్పందించారు. ఎన్టీఆర్‌కు కులం, ప్రాంతంతో పోల్చడం బుద్ధిలేని తనమన్నారు. ఖమ్మంలో పువ్వాడ అజయ్‌కుమార్ ఎన్టీఆర్ విగ్రహం పెట్టలేదా..? బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో కమ్మ సంఘానికి పది ఎకరాల భూమి ఇవ్వలేదా..? అని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. పొట్టి శ్రీరాములు యూనివర్సిటికి సురవరం ప్ర తాప్‌రెడ్డి పేరు పెట్టిందే నేను అని అన్నారు. ఆంధ్రలో తెలంగాణ వాళ్ల విగ్రహాలు ఎందు కు పెట్టడంలేదని అక్కడ పార్టీ పెట్టిన కేసీఆర్ అడగలేదు కదా? అని సీఎం గుర్తు చేశారు. వివాదాలు, సెంటిమెంట్ రాజకీయాలు చే యాలని తాను అనుకోవడం లేదని, తన దృష్టి అంతా రాష్ట్ర అభివృద్ధిపైనే ఉందన్నా రు. జీహెచ్‌ఎంసీ ఎన్నికలకు తొందరలేదని ముఖ్యమంత్రి చెప్పారు.

### హరీష్‌రావు ఒట్టేయాలి

బీఆర్ఎస్‌లోనే ఉంటానని హరీష్‌రావు ఒట్టేసి చెబుతారా..? అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. గతంలోనూ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి దగ్గరకు హరీష్‌రావు వెళ్లారని, ఆయన ఎవరెవరితో మాట్లాడుతున్నారో తనకు అన్నీ తెలుసని, కానీ వాటన్నింటిని చెప్పలేనని సీఎం పేర్కొన్నారు. ఇటీవల పార్టీ మీ టింగ్ వదిలేసి ఆయన ఢిల్లీకి ఎందుకు వెళ్లారని అని సీఎం ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ కలిసి పోటీ చేస్తాయనడంలో అనుమానం లేదన్నారు. సీబీఎస్‌ఈలో జవాబుపత్రాలు తారుమారు చేసినా గ్లోబరీనా.. కేటీఆర్ బీనామీ సంస్థ అని సీఎం తెలిపారు.

# హైడ్రా చర్యలు గర్హనీయం

(మొదటి పేజీ తరువాయి)

ఎన్‌వీఎన్ కన్‌స్ట్రక్షన్స్ 3 వేర్వేరు కోర్టు ధిక్కరణ పిటిషన్‌లు దాఖలు చేసింది. దీనిపై జస్టిస్ నగేశ్ భీమపాక విచారణ చేపట్టి మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. పిటిషనర్లు సమర్పించిన ప్రాథమిక ఆధారాలను పరిశీలిస్తే హైడ్రా.. హైకోర్టు గతంలో ఇచ్చిన ఉత్తర్వులతోపాటు వారు ఇచ్చిన హామీని కూడా ఉల్లంఘించినట్లు స్పష్టంగా ఉందన్నారు. వివాదాస్పదస్థలం 25కు ముందు ఎలా ఉందో 24 గంటల్లో అలా పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. ఒకవేళ అధికారులు పునరుద్ధరణ పనులు చేపట్టడంలో విఫలమైతే పిటిషనర్లు పూర్తి చేసి దానికైన ఖర్చు మొత్తాన్ని ప్రతివాదుల సొంత నిధుల నుంచి వసూలు చేసుకోవచ్చన్నారు. ప్రస్తుత అభిప్రాయాలన్నీ మధ్యంతర ఉత్తర్వులకే పరిమితమని స్పష్టం చేస్తూ కోర్టు ధిక్కరణ పిటిషన్‌లను జూన్ 4కి వాయిదా వేశారు.

# ట్రంప్ గరం గరం

(మొదటి పేజీ తరువాయి)

నిర్ణయం తీసుకుంటానని అట్టహాసంగా చెప్పుకొన్న ట్రంప్ ఇప్పుడు వెనక్కి తగ్గడం అంతర్జాతీయంగా చర్చనీయాంశమైంది. అమెరికా నావికా దిగ్బంధనంతో పాటు కొన్ని ఇతర అలవిగాని ఇరాన్ డిమాండ్ల వల్లే ట్రంప్ వెనక్కి తగ్గారని వైట్‌హౌస్ వర్గాలు భావిస్తున్నాయి. మరోవైపు, ట్రంప్ తీరుపై ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీ సలహాదారు మొహమ్మద్ రెజాయ్ అభ్యంతరం వ్యక్తం చేశారు. తమ దౌత్యాన్ని ట్రంప్ గడ్డిపోచతో సమంగా తీసిపారేశారని మండిపడ్డారు. గ్రీన్‌కార్డుల జారీ ప్రక్రియలో అమెరికా యూ టర్న్ తీసుకున్నది. అమెరికాలో శాశ్వత నివాస హోదా కలిగిన వారు గ్రీన్‌కార్డు కోసం దరఖాస్తు చేసుకోవాలంటే స్వదేశానికి వెళ్లాల్సిందేనని, అసాధారణ పరిస్థితుల్లో ఉన్నవారు తప్ప మిగిలిన వారందరికీ ఆ నిబంధన వర్తిస్తుందని అగ్రరాజ్యం గత వారం ప్రకటించింది. కానీ, ఇంతలోనే తన నిర్ణయాన్ని మార్చుకుని తూచ్.. అంది. గ్రీన్‌కార్డు కోసం దరఖాస్తుదారులు తమ స్వదేశానికి తిరిగి వెళ్లాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. తాజా నిర్ణయంతో ఇక అర్హులైన వలసదారులు అమెరికాలోనే ఉండి స్టేటస్ అడ్జస్ట్‌మెంట్‌కు దరఖాస్తు చేసుకోవచ్చు.

# జీహెచ్‌ఎంసీ లక్ష్యంగా రేవంత్ పావులు

(మొదటి పేజీ తరువాయి)

పెరిగిన వారు. ఎన్టీఆర్ పెట్టిన కాంగ్రెస్ వ్యతిరేక పునాదులే వారి రాజకీయ సిద్ధాంతం. మరి అలాంటి వారు కాంగ్రెస్‌కు ఓటు వేయాలంటే, ఆ పార్టీలో తమకు నచ్చిన వ్యక్తి ఉండాలి. రేవంత్ రెడ్డి సరిగ్గా ఆ పల్స్‌ను పట్టుకున్నారు. తాను కాంగ్రెస్ సీఎం అయినప్పటికీ, తన రాజకీయ మూలాలు ఎన్టీఆర్ సిద్ధాంతాల్లోనే ఉన్నాయని, ఇప్పటికీ చంద్రబాబు పట్ల తనకు గౌరవం ఉందని పరోక్షంగా సంకేతాలిస్తున్నారు. చంద్రబాబును ఆయన ఎప్పుడూ వ్యక్తిగతంగా విమర్శించకపోవడం వెనుక ఉన్న అసలు కారణం ఇదే. మైత్రివనం వంటి అత్యంత రద్దీ ప్రాంతంలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ద్వారా, అటు సెటిలర్లను, ఇటు టీడీపీ అభిమానులను రేవంత్ తన వైపు తిప్పుకున్నారు. మా పార్టీ నాయకుడు కాకపోయినా, మా దైవానికి గౌరవం ఇచ్చారు అనే భావనను టీడీపీ శ్రేణుల్లో కలిగించడంలో రేవంత్ నూటికి నూరు శాతం విజయం సాధించారు. ఎన్టీఆర్‌ను తెలుగు జాతి గర్వకారణంగా కీర్తిస్తూ, ఇటు తెలంగాణ వాదులను ఇబ్బంది పెట్టకుండానే అటు సెటిలర్ల మనసు గెలుచుకుంటున్నారు. వాస్తవానికి గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికలు రేవంత్ రెడ్డికి అగ్నిపరీక్ష లాంటివి. నగరంలో కాంగ్రెస్ బలపడాలంటే టీడీపీ సానుభూతిపరుల మద్దతు అనివార్యం. అందుకే, ఆయన వ్యూహాత్మకంగా తన ప్రసంగాల్లో ఇందిరా గాంధీతో పాటు ఎన్టీఆర్ పేరును కూడా సమానంగా వాడుతున్నారు. ఎన్టీఆర్ ప్రారంభించిన పక్కా ఇళ్ల పథకమే.. ఈనాటి ఇందిరమ్మ ఇళ్లు అని చెప్పడం ద్వారా రెండు పార్టీల సిద్ధాంతాలను ఒకే తాటిపైకి తెచ్చారు. ఇది రాజకీయంగా రేవంత్ రెడ్డికి అడ్వాంటేజ్ ఇచ్చే అంశం. రాజకీయాల్లో ఏదీ యాదృచ్ఛికం కాదు. రేవంత్ రెడ్డి ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం వెనుక ఉన్నది కేవలం అభిమానం మాత్రమే కాదు, పక్కాగా లెక్కగట్టిన పొలిటికల్ అరిథ్మెటిక్ . టీడీపీ ఓట్లను కాంగ్రెస్ వైపు తిప్పుకుంటే, గ్రేటర్ హైదరాబాద్‌లో తిరుగులేని శక్తిగా ఎదగవచ్చని ఆయన భావిస్తున్నారు. మరి రేవంత్ వేసిన ఈ విగ్రహ రాజకీయం ఓట్ల రూపంలో ఎంతవరకు మారుతుందో రాబోయే ఎన్నికలు తేల్చనున్నాయి.

# చిన్న కాంట్రాక్టర్లను చిదిమేశారు

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్, మే 30 (ప్రజాతీర్పు):**

ఎన్నికలు ఎప్పుడు వస్తాయా.. ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి కర్రుకాల్చి వాతపెట్టి, బొందపెట్టాలని ప్రజలు ఎదురుచూస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసి డెంట్ కే తారకరామారావు అన్నారు. రాష్ట్రంలో మక్కలు, వడ్లు కొనుగోలుకాక రైతులు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని, ఇవాళ ఏ ఒక్క ఊరికైనా కాంగ్రెస్ వాళ్లు వెళ్లే ధైర్యం ఉందా అని ప్రశ్నించారు. హైదరాబాద్ ఇందిరాపార్కు వద్ద ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహాధర్నాలో కేటీఆర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్‌పై, సీఎం రేవంత్‌రెడ్డిపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఎన్నికలకు ముందు 13 డిక్లరేషన్లు, 6 గ్యారంటీలు, 420 హామీలతో మాయమాటలు చెప్పి గద్దెనెక్కిన కాంగ్రెస్.. అధికారం లోకి వచ్చాక అన్ని వర్గాలను నట్టేట ముంచిందని ధ్వజమెత్తారు. ఎన్నికల ముందు చేవెళ్ల, కామారెడ్డి డిక్లరేషన్ల పేరు తో ప్రభుత్వ కాంట్రాక్టుల్లో ఎస్సీలకు 18 శాతం, ఎస్టీలకు 12 శాతం, బీసీలకు 42 శాతం (మొత్తం 72 శాతం) రిజర్వేషన్లు ఇస్తామని నమ్మబలికారని కేటీఆర్ గుర్తుచేశారు. కానీ అధికారంలోకి వచ్చాక 72 శాతం కాదు గదా, 72 పైసలు కూడా ఈ వర్గాలకు ఇవ్వకుండా అడ్డగోలు జీవోలను తెచ్చారని మండిపడ్డారు. చివరికి గురుకుల పాఠశాలల్లో స్థానిక చిన్న కాంట్రాక్టర్లు సరఫరా చేసే కూరగాయలు, చికెన్, పాలు, బ్రెడ్ వంటి వాటిని కూడా వారికి దక్కకుండా చేస్తూ 'జీవో నెం.17' తీసుకువచ్చి, ఆ టెండర్లను పెద్ద కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టేందుకు కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. చిన్న కాంట్రాక్టర్లను రోడ్లపైకి తెచ్చిన ఈ జీవో 17 రద్దయ్యేవరకు, బడుగు, బలహీన వర్గాలకు కాంట్రాక్టులు దక్కేవరకు పోరాటం ఆపేదిలేదని కేటీఆర్ స్పష్టంచేశారు.

### శ్వేతపత్రం విడుదల చేయాలి..

ఇవాళ రాష్ట్రంలో కాంట్రాక్టులు కేవలం ఇద్దరికే దక్కుతున్నాయని, రేవంత్ రెడ్డి బామ్మర్దికి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కొడుకుకే అన్ని కాంట్రాక్టులు ఇస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. సొంత నియోజకవర్గం కొడంగల్-- నారాయణపేట ఎత్తిపోతల పథకానికి సంబంధించిన రూ.4 వేల కోట్ల కాంట్రాక్టును తన అనుయాయులకే ఇచ్చుకున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో కేవలం వాళ్ల బంధువులకే కాకుండా, బీజేపీ ఎంపీ సీఎం రమేష్‌కు రూ.1300 కోట్ల కాంట్రాక్టులు ఇస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్‌రె డ్డి ఇప్పటివరకు రూ.4 లక్షల కోట్ల అప్పు చేశారని, అందులో రూ.4 అయినా ఎస్సీ, ఎస్టీ, బీసీ కాంట్రాక్టర్లకు ఇచ్చారా అని ప్రశ్నించారు. చిన్న కాంట్రాక్టర్లకు విడుదలచేసిన నిధులు, చేసిన అప్పులపై శ్వేతపత్రం విడుదల చేసే దమ్ము రేవంత్ సర్కారుకు ఉందా అని కేటీఆర్ ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి పేమెంట్ కోటాలో గద్దెనెక్కారని, ఆయన ఒక రెగ్యులర్ సీఎం కాదని, కేవలం 'రెన్యూవల్ సీఎం' అని కేటీఆర్ ఎద్దేవా చేశారు. ఢిల్లీ కాంగ్రెస్ హైకమాండ్‌కు నెలనెలా కప్పం పంపి తన కుర్చీని కాపాడుకుంటున్నారని, ఢిల్లీకి బ్యాగులు మోసినన్ని రోజులు మాత్రమే ఆయన ఉద్యోగం ఉంటుందని వ్యాఖ్యానించారు. తెలంగాణ బడుగులకు తీవ్ర అన్యాయం జరుగుతున్నా ఢిల్లీ హైకమాండ్ మౌనంగా ఉండటానికి ఇదే కారణమన్నారు. ఈ ద్రోహానికి రేవంత్ రెడ్డితో పాటు రాహుల్ గాంధీని, మల్లికార్జున ఖర్గేని కూడా నిలదీయాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఐపీఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే లక్ష్యంతో దాదాపు పది వేల మంది యువతకు కాంట్రాక్టర్లుగా అవకాశాలు కల్పించిందన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం జీవో 17ను తీసుకువచ్చి కాంట్రాక్టర్లను రోడ్డున పడేసిందని ఆరోపించారు. రాష్ట్రంలో రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, ప్రభుత్వం ఏర్పడ్డాక మరో 50 వేల మంది యువ కాంట్రాక్టర్లను తయారు చేస్తామని చెప్పారు. కాంట్రాక్టర్లకు న్యాయం జరిగేంత వరకు తమ పోరాటం కొనసాగుతుందన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్‌చేశారు. కాంట్రాక్టుల్లో రిజర్వేషన్లు అమలు చేయకపోవడం వల్లే నేడు రోడ్డు పడ్డారన్నారు. బలహీనవర్గాల హక్కుల కోసం బీఆర్ఎస్ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని పేర్కొన్నారు.

### సంపద సృష్టి-అద్భుత ప్రగతి

గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ 'సంపద సృష్టించాలి -పేదలకు పంచాలి' అనే దృక్పథంతో పనిచేశారన్నారు. నాడు చిన్న చిన్న కాంట్రాక్టర్లను ఆదుకుని గౌరవంగా నిలబెట్టారని గుర్తు చేశారు. కేసీఆర్ అప్పులు చేసి 1000కి పైగా గురుకులాలు కట్టించి, 6.50 లక్షల మంది బడుగు విద్యార్థులకు ఒక్కొక్కరిపై రూ.1.20 లక్షల నుంచి రూ.1.25 లక్షల వరకు ఖర్చుపెట్టి కార్పొరేట్ స్థాయి ఉచిత విద్య, బూట్లు, బట్టలు, నాణ్యమైన భోజనం అందించారని పేర్కొన్నారు. అప్పులతోనే కాళేశ్వరం ప్రాజెక్టు కట్టారని, జిల్లాకో మెడికల్ కాలే జీ, నర్సింగ్ కాలేజీ తెచ్చారని, 24 గంటల కరెంట్, కేసీఆర్ కిట్, 15 లక్షల మంది ఆడబిడ్డలకు మేనమామ కట్నంగా కల్యాణ లక్ష్మి కింద ఆర్థిక సాయం అందించారని తెలిపారు. రైతులకు రూ.72 వేల కోట్ల రైతుబంధు సాయాన్ని నేరుగా ఖాతాల్లో వేశారని గుర్తు చేశారు. ముఖం బాగాలేక అద్దం పగులగొట్టుకున్న చందంగా.. తాము చేతగాక కేసీఆర్ అప్పులు చేశాడని రేవంత్‌రెడ్డి అవాకులు చవాకులు పేలుతున్నాడని మండిపడ్డారు. హద్దు మీరి మాట్లాడితే ఊరుకునేది లేదని, తెలంగాణ తెచ్చిన మగోడు, మొనగాడు కేసీఆర్ అని కేటీఆర్ గర్వంగా ప్రకటించారు. మైనర్ బాలికకు అన్యాయం జరిగితే ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వదిలిపెట్టకుండా ఎట్లా పోరాడారో, బడుగుల సమస్యలపై కూడా అలాగే పోరాడతామన్నారు. బడుగు వర్గాల సమస్యలపై అధికారులకు, మం త్రులకు వినతిపత్రాలు ఇవ్వాలని, ఒకవేళ వాళ్ళు వినకపోతే భవిష్యత్తులో జంతర్ మంతర్ లేదా ఢిల్లీ వేదికగానైనా పోరాడుతామన్నారు. 2028లో తప్పకుండా మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే వస్తుందని, నాడు 10 వేల మంది కాదు, దాదాపు 50 వేల మంది బడుగు, బలహీన వర్గాల యువకులను కాంట్రాక్టర్లుగా తీర్చిదిద్దే బాధ్యత ను కేసీఆర్ తీసుకుంటారని కేటీఆర్ అభయమిచ్చారు.

# కర్ణాటక సీఎల్పీ నేతగా డీకే శివకుమార్



బెంగళూరు, మే 30: కర్ణాటక కాంగ్రెస్ శాసనసభాపక్ష (సీఎల్పీ) నేతగా డీకే శివకుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బెంగళూరులోని విధాన సౌధలో ఈ మేరకు ఆ పార్టీ ఎమ్మెల్యేలు ఆయన్ను ఎన్నుకున్నారు. డీకేను సీఎల్పీ నేతగా మొదట ఎమ్మెల్యే సిద్ధరామయ్య ప్రతిపాదించగా, మరో ఎమ్మెల్యే పరమేశ్వర ఆ ప్రతిపాదనను బలపరిచారు. వెంటనే మిగతా ఎమ్మెల్యేలంతా చేతులెత్తి ఆ ప్రతిపాదనకు మద్దతు తెలిపారు. దీంతో సీఎల్పీ నేత ఎంపిక ప్రక్రియ పూర్తయింది. సీఎల్పీ సమావేశం ముగిసిన వెంటనే డీకే శివకుమార్, సిద్ధరామయ్య కలిసి లోక్‌భవన్ (రాజ్‌భవన్)కు వెళ్లారు. అసెంబ్లీలో తమ పార్టీకి స్పష్టమైన మెజారిటీ ఉందని, తమ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు సమ్మతించాలని గవర్నర్ థావర్‌చంద్ గెహ్లాట్‌ను కోరారు. గవర్నర్ అందుకు సమ్మతించడంతో సీఎంగా డీకే ప్రమాణ స్వీకారోత్సవానికీ ముహూర్తం ఖరారైంది. వచ్చే నెల 3న లోక్‌భవన్‌లో ముఖ్యమంత్రిగా డీకే శివకుమార్, ఆయన మంత్రివర్గంతో గవర్నర్ ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. వారి ప్రమాణ స్వీకారోత్సవాన్ని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ సైతం ధ్రువీకరించారు. ప్రస్తుత అసెంబ్లీ కాలపరిమితి ప్రకారం డీకే సుమారు రెండేళ్ల పాటు సీఎంగా బాధ్యతలు నిర్వర్తించనున్నారు.

### విద్యార్థి నేత నుంచి సీఎం పీఠం వరకు

డీకే శివకుమార్ తన 18 ఏటనే రాజకీయ అరంగేట్రం చేశారు. కాంగ్రెస్ అనుబంధ విద్యార్థి విభాగం ఎన్ఎస్‌యుఐలో విద్యార్థి నేతగా రాజకీయాల్లోకి ప్రవేశించారు. 1981 83 మధ్య పార్టీ బెంగళూరు జిల్లా అధ్యక్షుడిగా సేవలందించారు. 1985 అసెంబ్లీ ఎన్నికల్లో సాథనూర్ నియోజకవర్గం పోటీ చేసి ఓడిపోయారు. 1989 అసెంబ్లీ ఎన్నికల్లో అదే నియోజకవర్గం నుంచి గెలుపొందారు. నాటి సీఎం ఎస్.బంగారప్ప మంత్రివర్గంలో పిన్న వయస్కుడిగా జైళ్ల శాఖ బాధ్యతలు నిర్వర్తించారు. ఈ క్రమంలో ఆయన పార్టీలో ట్రబుల్ షూటర్ అనే పేరు తెచ్చుకున్నారు. మూడున్నర దశాబ్దాలుగా పార్టీలో కొనసాగుతూ డిప్యూటీ సీఎం వరకు ఎదిగారు. 3న ముఖ్యమంత్రి పీఠాన్నీ అధిష్ఠించనున్నారు. ఒకవైపు తన రాజకీయ ప్రస్థానాన్ని కొనసాగిస్తూనే, మరోవైపు తన కుటుంబ సభ్యుల సహకారంతో క్వారీయింగ్, రియల్ ఎస్టేట్ వంటి వ్యాపార రంగాల్లోనూ రాణించారు. ట్రస్టుల ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఇంజినీరింగ్ కళాశాలలు, ఫార్మసీ సంస్థలు, పాఠశాలలు నడిపిస్తున్నారు. తద్వారా రాష్ట్ర రాజకీయ నేతల్లోనే అత్యంత ధనవంతుడిగా ఎదిగారు. డీకేకు కాస్ట్లీ వాచీలంటే ఎంతో ఇష్టం. 2023 ఎన్నికల అఫిడవిట్ ప్రకారం, డీకే ఆస్తుల విలువ నికరంగా రూ.1,413.80 కోట్లు. వాటిలో స్థిరాస్తులు రూ. 1,140 కోట్లు కాగా, చరాస్తులు రూ.273 కోట్లు. అలాగే, అప్పులు రూ.265 కోట్లు.

# జూన్‌లోనూ వడగాడ్పులు!

(మొదటి పేజీ తరువాయి)

ఎక్కువ వడగాడ్పుల రోజులు నమోదవుతాయని.. మహారాష్ట్ర, తెలంగాణ, తమిళనాడులోని కొన్ని ప్రాంతాల్లోనూ వడగాడ్పుల తీవ్రత పెరిగే అవకాశం ఉందని హెచ్చరించింది. 'మధ్య, వాయవ్య, తూర్పు భారతంలోని కొన్ని ప్రాంతాలు మినహా దేశంలోని చాలా ప్రాంతాల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణంకన్నా ఎక్కువగా ఉంటాయి. కనిష్ట ఉష్ణోగ్రతలు సైతం చాలా వరకు సాధారణంకన్నా ఎక్కువ ఉండే అవకాశం ఉంది'అని ఐఎండీ డీజీఎం మృత్యుంజయ్ మొహాపాత్ర శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. నిరంతరం అధిక ఉష్ణోగ్రతల వల్ల మౌలిక సదుపాయాలు, వనరుల నిర్వహణ వ్యవస్థలపై అదనపు భారం పడే అవకాశాలున్నాయని, ఈ దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వాలు, జిల్లా యంత్రాంగాలు అవసరమైన సన్నద్ధతా చర్యలు చేపట్టాలని సూచించారు. మరోవైపు రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ లోటు వర్షపాతం నమోదు కావొచ్చన్నారు. ఈ పరిస్థితుల వల్ల ప్రజారోగ్యం, నీటి లభ్యత, విద్యుత్ వినియోగం, నిత్యావసర సేవలపై తీవ్ర ప్రభావం ఉండొచ్చని అభిప్రాయపడ్డారు.

### దేశంలో ఈసారి వర్షాలు తక్కువే..

దేశవ్యాప్తంగా జూన్ నుంచి సెప్టెంబర్ వరకు సాధారణంకన్నా తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశాలున్నాయని ఐఎండీ తెలిపింది. ఈ ఏడాది దేశవ్యాప్తంగా రుతుపవనాల వర్షపాత దీర్ఘకాల సగటు (ఎల్‌పీఏ)లో 90 శాతంగా ఉండే అవకాశం ఉందని.. ఇది ఏప్రిల్‌లో అంచనా వేసిన 92 శాతం కంటే కూడా తక్కువని తాజా అంచనాలో పేర్కొంది. ఎల్‌నినో ప్రభావం నైరుతి రుతుపవనాలపై పడటంతో మధ్యభారత్ సహా దక్షిణ ద్వీపకల్ప ప్రాంతాలు, దేశ వాయవ్య ప్రాంతంలో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశముందని పేర్కొంది. అదే సమయంలో ఈశాన్య భారత్‌లో మాత్రం సాధారణ స్థాయిలో, వాయవ్య భారత్‌లోని కొన్ని ప్రాంతాలు, తూర్పు ద్వీపకల్ప ప్రాంతాలు, తూర్పు-మధ్యభారత్‌ను ఆనుకొని ఉన్న ప్రాంతాలు, తూర్పు భారత్‌లోని కొన్నిచోట్ల సాధారణం నుంచి అధిక వర్షాలు కురిసే అవకాశముందని వెల్లడించింది. ఖరీఫ్ సాగుపై తీవ్ర ప్రభావం!: దేశంలోని ప్రధాన వర్షాధార వ్యవసాయ ప్రాంతాలను కలిగిన 'మాన్సూన్ కోర్ జోన్'లోనూ ఈసారి సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశముందని ఐఎండీ పేర్కొంది. దీంతో ఖరీఫ్ సాగుపై తీవ్ర ప్రభావం పడే అవకాశముందని అంచనా వేసింది. సాధారణం కంటే తక్కువ వర్షపాతం కారణంగా వ్యవసాయం, తాగునీటి లభ్యత, జలవిద్యుత్ ఉత్పత్తి, పర్యావరణ వ్యవస్థలపై ప్రభావం పడే అవకాశముందని హెచ్చరించింది. కరువు పరిస్థితులు, తాగునీటి కొరత వంటి సమస్యలు మరింత పెరిగే ప్రమాదం ఉందని తెలిపింది.

### వడదెబ్బతో 10 మంది మృతి

రాష్ట్రంలోని వేర్వేరు ప్రాంతాల్లో వడదెబ్బతో 10 మంది మృతి చెందారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లాలోని ఎర్రగుంటపల్లిలో మేస్త్రీ ఇంజపురి కనకయ్య (48), గంగిపల్లిలో రాచర్ల సంపత్ (55), మానాలలో ఉపాధి కూలీ ఎడిపెల్లి గంగారెడ్డి (60). పాపక్కపల్లిలో సామన్ వీరన్న (68), మహబూబాబాద్ జిల్లా ఇస్లావత్ తండాలో బోడ భిక్రి (63), పెనుగొండలో సందా ఉపేందర్ (46), మర్రిమిట్టలో గుండమల్ల లచ్చమ్మ (68), జయశంకర్ భూపాలపల్లి జిల్లా అశిరెడ్డిపల్లిలో జెట్టి వీరమ్మ (104), హనుమకొండలోని లక్ష్మీపురంలో జనగాని అమృత (76), సంగారెడ్డి జిల్లా దెగుల్‌వాడిలో గ్రామ పంచాయతీ కార్?మకురాలు సంగీత (40) వడదెబ్బతో మృతి చెందారు.

# రైతన్నతో చెలగాటం

(మొదటి పేజీ తరువాయి)

ధాన్యం సేకరణ ఉందని తెలిపారు. అన్ని వనరులు ఉన్నప్పటికీ, ప్రభుత్వ చేతగానితనం, సరైన కార్యాచరణ ప్రణాళిక లేకపోవడంతో పంట చేతి కొచ్చిన సమయంలోనే రైతులు వర్షాల బారినపడి నష్టపోతున్నారని తెలిపారు. తమ పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు 'రైతుల గోస -బీజేపీ భరోసా' యాత్ర చేపట్టే వరకు కూడా కాంగ్రెస్ మంత్రులు కార్యాలయాల్లోనే పరిమితమయ్యారని, కొనుగోలు కేంద్రాల్లో ఎదురవుతున్న సమస్యలపై ప్రభుత్వం స్పందించకుండా కేవలం ప్రకటనలకే పరిమితమైందని ఆగ్రహం వ్యక్తం చేశా రు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో శనివా రం నిర్వహించిన మీడియా సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. మార్పు పేరుతో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నరేళ్ల పాలన పూర్తిచేసుకున్నా, తెలంగాణ రైతుల జీవితాల్లో ఆశించిన మార్పు కనిపించడం లేదన్నారు. అనేక హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, తెలంగాణ రైతుల పట్ల తీవ్ర నిర్లక్ష్యంతో వ్యవహరిస్తోందని, రైతుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని తెలిపారు.

### కొనుగోళ్లు ఎందుకు చేపట్టలేదు..

దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో ప్రభుత్వం, రైస్ మిల్లర్లు, అధికా రులు, దళారీల మధ్య రైతులు నలిగిపోతున్నారని పేర్కొన్నారు. ధాన్యం కొను గోళ్లు కేంద్ర ప్రభుత్వం చేయడం లేదని ముఖ్యమంత్రి, మంత్రులు విమర్శలు చేస్తున్నారన్నారు. అయితే ధాన్యం సేకరణ కేంద్రాల నిర్వహణ, కొనుగోళ్లు, రైస్ మిల్లులకు తరలింపు వంటి బాధ్యతలు రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఉంటాయని, రాష్ట్ర ప్రభుత్వం ధాన్యాన్ని కొనుగోలు చేసి మిల్లులకు పంపాలి.. మిల్లులు బియ్యంగా మార్చి ఎఫ్‌సీఐకి అందించాలన్నారు. ప్రతి పంట సీజన్‌కు ముందు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు సమావేశమై ఉత్పత్తి అంచనాలు, కొనుగోలు పరిమాణం, నిల్వ సదుపాయాలు, వ్యయభారం తదితర అంశాలపై చర్చించి లక్ష్యాలను నిర్ణయిస్తారని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా గత సమావేశాల్లో ఈ లక్ష్యాలకు అంగీకరించిందని తెలిపారు. ఈ ఏడాది ఖరీఫ్, రబీ సీజన్లకు కలిపి 52.24 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని ఎఫ్‌సీఐకి అందించేలా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల మధ్య ఒప్పందం కుదిరిందని, అంటే దాదాపు 53 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు కేంద్రం అంగీకరించిందన్నారు. అలాంటప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు పూర్తిస్థా యిలో కొనుగోళ్లు చేపట్టలేకపోయిందో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. తమ బాధ్యతలను నిర్వర్తించకుండా కేంద్ర ప్రభుత్వంపై నెపం మోపడం సరికాదని, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను కేంద్రంపై మోపే ప్రయత్నం జరుగుతోందన్నారు.

### దొడ్డు బియ్యం రైతుల భవిష్యత్తేంటి?

గతంలో బీఆర్ఎస్, ప్రస్తుతం కాంగ్రెస్.. రైతుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నాయని, రైతుల భవిష్యత్తుపై ఎలాంటి ముం దుచూపు చర్యలు కనిపించడం లేదన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం సన్నబియ్యం సేకరణపై దృష్టి పెడుతుండగా, దొడ్డుబియ్యం పండిస్తున్న రైతులను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని, వారి భవిష్యత్తు ఏమిటి?, వారికి అవసరమైన విత్తనాలు, మార్కెటింగ్ సదుపాయా లు ఎక్కడ ఉన్నాయి? అనే ప్రశ్నలకు సమాధానం లేదన్నారు. గతంలో తమిళనాడు, కేరళ, కర్ణాటక, బిహార్ రాష్ట్రాలు దొడ్డుబియ్యాన్ని కొనుగోలు చేసేవని, ప్రస్తుతం ఆయా రాష్ట్రాల్లో కూడా ఉత్పత్తి పెరగడంతో పరిస్థితులు మారాయని, దీనికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యామ్నాయ ప్రణాళికలు రూపొందించాలన్నారు. 6 ఎంఎం నుంచి 6.5 ఎంఎం పొడవు గల బియ్యానికి మార్కెట్ డిమాండ్ ఉందని, అయితే అలాంటి వంగడాల సాగుకు అవసరమైన విత్తనాలు అందించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. రైతుల అవసరాల కంటే కాంగ్రెస్ ప్రభుత్వం కమీషన్లు, కాంట్రాక్టులు, రియల్ ఎస్టేట్ వ్యాపారం, భూవ్యవహారాలపైనే ఎక్కువ దృష్టి పెడుతోందని, హామీలు, గ్యారంటీల అమలుపై శ్రద్ధ కనిపించడం లేదని విమర్శించారు. రాష్ట్రంలోని గోదాముల్లో నిల్వ సామర్థ్యం కూడా పరిమితంగా నే ఉందని, మరోవైపు దేశవ్యాప్తంగా ధాన్యం ఉత్పత్తి పెరుగుతోందని, ఈ పరిస్థితులకు అనుగుణంగా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేయాలని చెప్పారు.



# సమస్యల పరిష్కారానికై నిరవధిక సమ్మె

**(కపిల్ వాగ్మారే సిఆర్ కే ప్రజా తీర్పు భైంసా ) మే 30**

నిర్మల్ జిల్లాలోని భైంసా పట్టణం లోని ఐకేపీ కార్యాలయం ముందు ఐకెపి ఇందిరా క్రాంతిపథం సెర్ప్ పరిధిలో పని చేస్తున్న వీఓఏలు తమ పెండింగ్ సమస్యల పరిష్కారం కోరుతూ.వీఓఏ కె.కల్పన ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మెలో పాల్గొని భైంసా మండల కేంద్రంలోని చైతన్య మండల సమైక్య (ఐకేపీ) కార్యాలయం సమీప వద్ద 13 రోజుగా కొనసాగుతున్న నిరవధిక సమ్మె.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.ప్రభుత్వం విడుదల చేసిన జీఓ 302/2022 మరియు జీఓ 363/2025 ప్రకారం అమలు చేయాల్సిన పలు అంశాలు ఇంకాఅమలుచేయలేదని,ప్రభుత్వం వెంటనే స్పందించి తమసమస్యల, నుపరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ముఖ్యంగా వీఓఏ లకు తగిన వేతనాలు,పదోన్నతులు, ఉద్యోగభద్రతకల్పించాలన్నారు.నెలకు రూ.26 వేల వేతనం అమలు చేయాలని, తమను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి హెచ్ఆర్ పాలసీ అమలు చేసి,అర్హులైన వీఓఏలను సీసీ లుగాపదోన్నతికల్పించాలని, రూ.20 లక్షల బీమా సౌకర్యం కల్పించాలని,వీఓఏ లకు ట్యాబ్ సౌకర్యం కల్పించాలని,జీఓ 58ను సవరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రభుత్వం స్పందించి తక్షణ చర్యలు తీసుకోకపోతే రాష్ట్ర వ్యాప్తంగాఆందోళనలు,ధర్నాలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో విఓఏలు ఉపాధ్యక్షులు రాములు, కార్యదర్శి పొచిరాం,కే.లక్ష్మీ, సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# రాజ్యాంగ హక్కులను సద్వినియోగం చేసుకోవాలి

- ఎండపల్లి మండల ఆర్ఐ తోడేటి అన్వేష్

**( ఎలుక భగవాన్ యాదవ్, ప్రజాతీర్పు, ఎండపల్లి) మే 30:**

రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రతి పౌరుడు సద్వినియోగం చేసుకోవాలని ఎండపల్లి మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ తోడేటి అన్వేష్ పేర్కొన్నారు. శనివారం మండలంలోని ముంజంపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీలో పౌర హక్కుల దినోత్సవం( సివిల్ రైట్స్ డే ) కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పౌర హక్కులు,సమానత్వం, సౌభ్రాతృత్వం పై ఆర్ ఐ అన్వేష్ అవగాహన కల్పించారు. అంటరానితన నిర్మూలన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సింగిరెడ్డి లింగారెడ్డి, పంచాయతీ కార్యదర్శి తో పాటు వ్యవసాయ విస్తరణాధికారి బలిజపల్లి సందీప్, ఉపాధి హామీ ఏపీవో అనిల్ కుమార్, ఎండపల్లి ఎస్సీ హాస్టల్ వార్డెన్ అఫ్జల్, ఎమ్మార్పీ డి. రాజారాణి, బసంత్ నగర్ పోలీస్ హెడ్ కానిస్టేబుల్, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, అంబేడ్కర్ సంఘం నాయకులు చొప్పదండి బుచ్చిలింగం, ఉపాధి హామీ కూలీలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# దేగాం గ్రామం లో ఉచిత వైద్య శిభిరం

**(కపిల్ వాగ్మారే సిఆర్ కే,ప్రజా తీర్పు భైంసా) మే 30**

నిర్మల్ జిల్లా భైంసా మండలం లోని దేగాం గ్రామంలో శనివారం వెంకటేశ్వర మల్టీ స్పెషలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గుండె వైద్య నిపుణులు డాక్టర్ పద్మనాభయ్య మాట్లాడుతూ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలన్నారు. చెడు అలవాట్లకు దూరంగా ఉంటేరోగాలు,దరిచేరవన్నారుఅనంతరం వైద్యులు, సిబ్బంది, ప్రజల కు వైద్య పరీక్షలు చేసి, ఉచితంగా మందుల పంపిణి చేశారు.శిభిరం నిర్వహించినందుకు గ్రామస్తుల తరుపున సర్పంచ్ సిరంసుష్మరెడ్డి,కృతజ్ఞతలు తెలిపారు. వైద్యులను సిబ్బంది శాలువాతో సన్మానించారు.కార్యక్రమం లో ఉప సర్పంచ్,వార్డు సభ్యులు,వేంకటేశ్వర ఆసుపత్రి సిబ్బంది.ఆసుపత్రి పీ ఆర్ వో నవీన్, యోగేష్,గ్రామ పెద్దలు పాల్గొన్నారు..

# మాసాయిపేట్ మండలంలోని ఐకెపి సెంటర్లను సందర్శించిన తూప్రాన్ ఆర్డీవో జయచంద్ర రెడ్డి

రైతుల దగ్గర ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం. ఆర్డిఓ

**(వంజరపు) ఎల్లం ప్రజా తీర్పు ప్రతినిధి మాసాయిపేట్ ) మే 30.**



మెదక్ జిల్లా జిల్లా మాసాయిపేట మండల కేంద్రంలో మరియు మండలం వ్యాప్తంగా ఉన్న ఐకెపి సెంటర్లను మరియు గోదాం లను తూప్రాన్ ఆర్డీఓ జై చంద్రారెడ్డి సందర్శించారు. తాసిల్దార్ జ్ఞాన జ్యోతి, ఆర్ ఐ ధన్సింగ్ ఐకెపిలో ఉన్న వరి ధాన్యం అన్లోడింగ్ను వేగవంతం చేయాలని సూచించారు. అలాగే మాసాయిపేట మండలం, బొమ్మారం గ్రామంలోని ఐకేపీని సందర్శించి, లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాసాయిపేట ఆర్ఐ ధన్సింగ్, పిఎసిఎస్ డైరెక్టర ఊదండపురం నర్సింలు రైతులు పాల్గొన్నారు.

# ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు ప్రత్యేక టెట్ ...





## పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు పులగం దామోదర్ రెడ్డి...

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) మే 30.**

రాష్ట్రంలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయులకు ప్రత్యేక టెట్ నిర్వహించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందని ఎస్ సి ఆర్ టి అధికారుల ఆమోదం పొంది ఫైల్ ముఖ్యమంత్రి ఆమోదం కొరకు వేసి ఉందని ముఖ్యమంత్రి ఆమోదం పొందిన వెంటనే ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు ప్రత్యేక టెట్ ప్రభుత్వ నిర్వహిస్తుందని ఇది సంవత్సరంకు మూడుసార్లు నిర్వహిస్తారని పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు పులగం దామోదర్ రెడ్డి అన్నారు ఈరోజు స్థానిక పొన్నాల గార్డెన్స్ లో శనివారం పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనంద్ రావు యాల్ల అమర్నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన పదవ తరగతి లో 100% సాధించిన ప్రధానోపాధ్యాయులకు మరియు జిల్లా ఒ మండల టాపర్ విద్యార్థులకు ప్రతిభా అవార్డుల ప్రధానోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై, వారు మాట్లాడుతూ హెల్త్ కార్డ్ ల విషయంలో ఉపాధ్యాయులు కు ఎలాంటి అపోహలు వద్దని ఇది ట్రస్టు ద్వారా నిర్వహించబడుతుందని ఆ ట్రస్టులో ఉద్యోగ సంఘాలు కూడా సభ్యులుగా ఉన్నారని దానిపై ఎలాంటి ఆందోళన చెందవద్దని వారు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జూన్ 9వ తేదీ వరకు జనాభా లెక్కల ప్రక్రియ పూర్తి అవుతున్నందున జూలై మాసంలో ఉపాధ్యాయులకు బదిలీలతో పాటు పదోన్నతులు కూడా జరుగుతాయని వారన్నారు. ఈ సందర్భంగా పదవ తరగతి ఫలితాల్లో రాష్ట్రంలో జగిత్యాల జిల్లా నాలుగో స్థానంలో నిలిచిందని వారన్నారు. గత నెలలో రాష్ట్ర ప్రభుత్వం తో జరిపిన చర్చల్లో భాగంగా వంద రోజుల్లో ఉపాధ్యాయుల పెండింగ్ బకాయిలు చెల్లిస్తామని రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిందని వారన్నారు. పి ఆర్ సి కమిటీ మూడు సంవత్సరాలుగా కాలయాపన చేస్తుందని, పిఆర్సి నివేదికను ప్రభుత్వం వెంటనే తెప్పించుకొని అమలు చేయాలని వారు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వచ్చే విద్యా సంవత్సరం అల్పాహారం పాఠశాల విద్యార్థులకు ప్రవేశపెట్టడం అభినందనీయమని వారన్నారు. జగిత్యాల జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంఘునపట్ల దినేష్ మాట్లాడుతూ, ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని ఉపాధ్యాయ వృత్తి పట్ల నాకు గౌరవం ఉందని రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యాశాఖ పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని వారి కృషివలనే రాష్ట్రంలో నియోజకవర్గానికి ఒకటి పబ్లిక్ స్కూల్ ఒ ఇంటిగ్రేటెడ్ స్కూలు ఏర్పాటు చేస్తున్నారని వారన్నారు. ప్రైవేట్ పాఠశాల వలె ప్రభుత్వ పాఠశాలలో కూడా ప్రీ ప్రైమరీ ప్రభుత్వం ప్రవేశపెట్టడం అభినందనీయమని వారన్నారు. జిల్లా విద్యాధికారి రాము మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయుల కృషి వల్లనే ఈరోజు ఉత్తమ ఫలితాలు సాధించామని వారన్నారు. పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ ఈరోజు విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులకు ప్రతిభ అవార్డు ప్రధానోత్సవం కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని వారన్నారు. అనంతరం 50 మంది జిల్లా మరియు మండల టాపర్ విద్యార్థుల ను సన్మానించారు. 100% సాధించిన 178 మంది జిల్లా పరిషత్ పాఠశాలలు ప్రభుత్వ పాఠశాలు కేజీబీవీ మోడల్ స్కూల్ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ బీసీ వెల్ ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ సోషల్ వెల్ఫేర్ ప్రధానోపాధ్యాయులను మరియు ప్రిన్సిపాల్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి వంగ మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.



# ముధోల్‌లో జొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం

- మహిళా సంఘాలకు రూ.10.27 కోట్ల రుణాలు, 117
- మందికి కళ్యాణ లక్ష్మి--షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ
- ఎమ్మేలే పవార్ రామారావు పటేల్

**(కపిల్ వాగ్మారే సిఆర్ కే ప్రజా తీర్పు భైంసా) మే 30**

ఈ రోజు ముధోల్ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర మార్క్ఫెడ్,మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జొన్న కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రభుత్వంరైతులప్రయోజనాల కోసం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా తమ పంటలను విక్రయించి గిట్టుబాటుధర పొందాలని కోరారు. మధ్యవర్తులను ఆశ్రయించి నష్టపోకుండా ప్రభుత్వ సౌకర్యాలనువినియోగించుకోవాలనిసూచించారు.అనంతరం ముధోల్ మండల కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ముధోల్ మహిళా సమైక్య సంఘాలకు రూ.10 కోట్ల 27 లక్షల 50 వేల బ్యాంకు రుణాల చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు.అలాగే ఎన్ ఆర్ ఎల్ ఎం కేంద్ర నిధుల ద్వారా గొర్రె పిల్లల పెంపకం,గడ్డి విత్తనాలు,చాఫ్ కట్టర్ల కొనుగోలు కోసం రూ.5 లక్షల 20 వేల విలువైన చెక్కులను పంపిణీ చేశారు.అదే కార్యక్రమంలో ముధోల్ 79 మంది లబ్ధిదారులు మరియు బాసర38మందిలబ్ధిదారులు, మండలాలకు చెందిన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 117 మంది లబ్ధిదారులు ఈ పథకాల ద్వారా లబ్ధి పొందారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పేద కుటుంబాల ఆర్థిక భారం తగ్గించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, మహిళా సంఘాల ప్రతినిధులు, రైతులు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.



# ఉపాధి కూలీలకు మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ

**జక్కుల రాంబాబు, భద్రాద్రి కొత్తగూడెం రూరల్, మే 30(ప్రజా తీర్పు )**

తీవ్రమైన వేసవి ఎండలను సైతం లెక్కచేయకుండా బతుకుదెరువు కోసం కష్టపడుతున్న గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు అశ్వరావుపేట మండలం పాత రెడ్డిగూడెం గ్రామపంచాయతీ పాలకవర్గం అండగా నిలిచింది. శనివారం మండల పరిధిలోని పాత రెడ్డిగూడెం గ్రామపంచాయతీ పరిధిలో గల బండారు గుంపు విలేజ్ వద్ద ఉపాధి హామీ పనులు చేసుకుంటున్న కూలీల వద్దకు ఉప సర్పంచ్ ఉమ్మల దుర్గారెడ్డి, గ్రామపంచాయతీ కమిటీ అధ్యక్షులు చిప్పల కొమ్మి రెడ్డి స్వయంగా వెళ్లారు. మండుతున్న ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని కూలీల దాహార్తిని తీర్చడానికి వారికి ఉచితంగా మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ?ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన గ్రామపంచాయతీ కమిటీ అధ్యక్షులు చిప్పల కొమ్మి రెడ్డి, ఉప సర్పంచ్ ఉమ్మల దుర్గారెడ్డి మాట్లాడుతూ వేసవి కాలంలో ఉపాధి కూలీలు తమ ఆరోగ్యం పట్ల అత్యంత జాగ్రత్తలు వహించాలని సూచించారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున తగినన్ని నీళ్లు తాగుతూ, సురక్షితంగా ఉండాలన్నారు. సమయపాలన పాటిస్తూ, ఎండ ముదరక ముందే పనులను సజావుగా పూర్తి చేసుకోవాలని వారు కూలీలకు దిశానిర్దేశం చేశారు. మండుటెండల్లో తమను పరామర్శించి మజ్జిగ ప్యాకెట్లు అందించడంపై కూలీలు హర్షం వ్యక్తం చేస్తూ, పంచాయతీ కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. ?ఈ సేవా కార్యక్రమంలో వార్డు సభ్యులు చిప్పల సూర్యకాంతం, నారం నాగేశ్వరరావు, పంచాయతీ సిబ్బంది మడివి వెంకటేష్, ఉమ్మల నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే కూలీల మేటు చిప్పల యశోద, ఉమ్మల పొట్టెమ్మ, చిప్పల వెంకన్న బాబు, బైట్ గోపాలరావు, ఆదిలక్ష్మి, కూరం వాణి, నారం ప్రసాద్‌తో పాటు పెద్ద సంఖ్యలో ఉపాధి హామీ కూలీలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# తెలంగాణ అమరుల వారోత్సవ రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలి

- టీపీఎఫ్ పెద్దపల్లి జిల్లా కమిటీ పిలుపు
- సదస్సు కరపత్రం ఆవిష్కరణ

**(దుర్గం నగేష్ ప్రజా తీర్పు, పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్), మే 30:**

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల ఆశయాల సాధనకు, ప్రజాస్వామిక తెలంగాణ నిర్మాణ లక్ష్యంతో నిర్వహిస్తున్న తెలంగాణ అమరుల వారోత్సవాల రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని తెలంగాణ ప్రజా ఫ్రంట్ (టీపీఎఫ్) పెద్దపల్లి జిల్లా కమిటీ పిలుపునిచ్చింది. శనివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద రాష్ట్ర సదస్సుకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టీపీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గాండ్ల మల్లేశం, జిల్లా ప్రధాన కార్యదర్శి పులిపాక రవీందర్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం కేవలం ప్రత్యేక రాష్ట్రం సాధనకే పరిమితం కాలేదని, సామాజిక న్యాయం, స్వాభిమానం, నీళ్లు--నిధులు--నియామకాలు, పౌర మరియు ప్రజాస్వామిక హక్కుల సాధన కోసం సాగిందని పేర్కొన్నారు. రాష్ట్రం ఏర్పడి 12 సంవత్సరాలు పూర్తయినప్పటికీ ఉద్యమ లక్ష్యాలు పూర్తిస్థాయిలో అమలు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిర్వహించే రాష్ట్రవ్యాప్త సదస్సులో రాష్ట్ర అధ్యక్షుడు రాచమోని నాగభూషణం, ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ చింతకింది కాశీం, సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి,




తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు అంబటి నాగయ్య, టీపీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెంతెన సంజీవరావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగపురం సత్తయ్య తదితరులు పాల్గొని ప్రసంగించనున్నట్లు తెలిపారు. తెలంగాణ ఉద్యమ అమరవీరుల కుటుంబాలకు న్యాయం చేయాలని, ఉద్యమకారులు, విద్యార్థులపై నమోదైన యూపీఏ తదితర కేసులను ఎత్తివేయాలని, ప్రజాస్వామిక ఉద్యమకారులు, మేధావులపై జరుగుతున్న ఎన్ఐఏ దాడులను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర అస్తిత్వం, వనరుల పరిరక్షణ కోసం ప్రజలు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. తెలంగాణ అమరవీరుల ఆశయాలను సాకారం చేసేందుకు నిర్వహిస్తున్న ఈ సదస్సులో ప్రజలు, విద్యార్థులు, యువత, రైతులు, కార్మికులు, మహిళలు, మేధావులు, ప్రజాసంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీపీఎఫ్ జిల్లా కమిటీ సభ్యులు కొంతం రాజు, కాంపల్లి అంజన్న, సామాజిక ఉద్యమకారుడు రామిల్ల బాపు, ప్రజాసంఘాల నాయకుడు కుమ్మరి మోహనబాబు, అంబేద్కర్ సంఘం నాయకుడు బొంకూరి లక్ష్మణ్, సామాజిక కార్యకర్త బొంగాని పత్తిష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల యొక్క ప్రజల చేత.. ప్రజల కొరకు






## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**(వి.వెంకటేష్, ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) మే 30**

ప్రజల యొక్క – ప్రజల చేత – ప్రజల కొరకు ఏర్పడిన ప్రజాస్వామ్యం మన దేశంలో కొనసాగుతూ ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మాక్ పార్లమెంట్ నిర్వహణ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, జిల్లా విద్యాధికారి ఎస్.యాదయ్య, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, ఇతర శాఖల అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ద్వారా రాజ్యాధికారాన్ని చేపట్టే వారిని ఎన్నుకునే శక్తివంతమైన ఓటు హక్కు ప్రజలకు కల్పించబడిందని తెలిపారు. రాజ్యాంగం దేశాల వారీగా వివిధ రకాలుగా ఉంటుందని, మన దేశంలో అమలులో ఉన్న రాజ్యాంగం ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిందని, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యం కలిగి ఉన్నామని తెలిపారు. శాసన సభ, పార్లమెంట్, సర్పంచ్, మండల పరిషత్, జిల్లా పరిషత్, స్థానిక సంస్థల ఎన్నికల ద్వారా ప్రజాప్రతినిధులను ఎన్నుకునే స్వేచ్ఛ కలిగి ఉన్నామని, రాష్ట్ర, కేంద్ర ఎన్నికల సంఘాల ఆధ్వర్యంలో ఎన్నికలను నిర్వహించడం జరుగుతుందని, సరైన నాయకులను ఎన్నుకునే స్వేచ్ఛ, హక్కు ప్రతి ఓటరుకు ఉంటుందని తెలిపారు. ఎన్నికలలో ప్రజలకు కల్పించిన ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకోవాలని తెలిపారు. ఎన్నికలలో గెలుపొందిన ప్రజా ప్రతినిధులు ప్రజలకు జవాబుదారీతనంతో వ్యవహరించాలని తెలిపారు. ప్రజలకు కల్పించిన హక్కులు, చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. మంచిర్యాల శాసనసభ్యులు మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని, ప్రతి ఒక్కరు చదువుకోవాలని తెలిపారు. విద్య అనేది ఉద్యోగం కోసం మాత్రమే కాదని, సమాజంలోని ప్రతి అంశాన్ని తెలుసుకోవాలని, జ్ఞానం సంపాదించుకోవాలని, హక్కులు, చట్టాలు తెలుసుకోవాలని, విద్యార్థిని, విద్యార్థులు ఆత్మ రక్షణ విద్య నేర్చుకోవాలని తెలిపారు. తల్లిదండ్రులు వారి పిల్లల కోసం పడుతున్న కష్టాలు తెలుసుకోవాలని, ఏకాగ్రత, పట్టుదలతో విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని తెలిపారు. మహిళల రక్షణ, పోషణ, స్వావలంబన, సంక్షేమం కోసం ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. దేశంలో అనేక రకాల మతాలు, కులాలు, విభిన్న సంస్కృతులు ఉన్నప్పటికీ అందరం కలిసి జీవిస్తున్నామని, మనది యువ భారత దేశమని, దేశ భవిష్యత్తు యువతదేనని అన్నారు. భౌగోళికంగా, ఆర్థికంగా మన దేశం పటిష్టంగా ఉందని, దేశ భవిష్యత్తులో విద్య అత్యంత ప్రాముఖ్యత కలిగి ఉందని తెలిపారు. అక్షరాస్యతలో మంచిర్యాల జిల్లాలో ముందంజలో ఉంచాలని, జిల్లా ప్రజల సంక్షేమం కోసం అధికార యంత్రం సమన్వయంతో కృషి చేస్తున్నామని తెలిపారు.




## మత్తుకు బానిసై దోపిడీలకు పాల్పడిన ముఠా అరెస్ట్

**జీడిమెట్ల మే 30 (ప్రజా తీర్పు)**

పువ్వులపు నియోజకవర్గంలోని జీడిమెట్ల హెచ్ఎంటి కాలనీలో సులభంగా డబ్బు సంపాదించాలనే ఆశతో మత్తుకు బానిసలైన నలుగురు యువకులు దోపిడీలకు పాల్పడుతూ చివరకు పోలీసులకు చిక్కారు. ఎల్లమ్మబండకు చెందిన ఈ యువకులు ఒకవైపు ఆటో నడుపుతూ, వెల్డింగ్ పనులు చేసుకుంటూనే జల్సాలకు అలవాటు పడి ఈజీ మనీ కోసం నేరాల బాట పట్టారు. గత నెల రోజులుగా ఉదయం మార్నింగ్ వాక్‌కు వెళ్లే మహిళలను లక్ష్యంగా చేసుకుని, ఒంటరిగా వెళ్తున్న వారి మెడలోని బంగారు గొలుసులను లాక్కొని పరారవుతున్నారు. బాధితుల ఫిర్యాదుల మేరకు కేసు నమోదు చేసిన జీడిమెట్ల పోలీసులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టారు. సీసీ కెమెరాల ఫుటేజ్ ఆధారంగా నిందితుల కదలికలను గుర్తించిన పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి నలుగురు సభ్యుల ముఠాను అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి దోచుకున్న బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ డీసీపీ కోటి రెడ్డి జీడిమెట్ల పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేసు వివరాలను వెల్లడించారు. నిందితులను పట్టుకోవడంలో కీలకంగా వ్యవహరించిన జీడిమెట్ల పోలీస్ సిబ్బందిని ఆయన అభినందించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.




## చట్టాలపై యువత అవగాహన కలిగి ఉండాలి

- సోషల్ మీడియాను విద్యాభివృద్ధి కొరకు మాత్రమే ఉపయోగించాలి...

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) మే 30.**

ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో శనివారం జగిత్యాల జిల్లా కలెక్టరేట్ లోని సమావేశం మందిరంలో స్నేహ కార్యక్రమం నిర్వహించగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. యువత, బాలికలు తమ హక్కులు, చట్టాలు మరియు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. సమాజంలో మహిళల భద్రత, గౌరవం మరియు సమాన అవకాశాల కోసం ప్రభుత్వం అనేక చట్టాలు, పథకాలను అమలు చేస్తోందని, వాటి గురించి తెలుసుకోవడం ప్రతి బాలిక బాధ్యత అని అన్నారు. ప్రస్తుతం సోషల్ మీడియా ప్రభావం అధికంగా ఉన్న నేపథ్యంలో యువత, బాలికలు విద్యాభివృద్ధి, నైపుణ్యాల పెంపుదల మరియు వ్యక్తిత్వ వికాసానికి మాత్రమే సోషల్ మీడియాను ఉపయోగించుకోవాలని సూచించారు. సోషల్ మీడియా ద్వారా వచ్చే అసత్య ప్రచారాలు, తప్పుడు సమాచారానికి దూరంగా ఉండాలని, సాంకేతిక పరిజ్ఞానాన్ని సానుకూల దృక్పథంతో వినియోగించాలని తెలిపారు. విద్యార్థినులు నిర్భయంగా ప్రశ్నించే అలవాటు పెంపొందించుకోవాలని, ప్రశ్నించడం ద్వారా జ్ఞానం పెరుగుతుందని అన్నారు. ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు మరియు నిర్ణయాలు తీసుకునే సామర్థ్యాన్ని అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. బాల్య వివాహాలు, లింగ వివక్ష, సైబర్ నేరాలు, మహిళల రక్షణకు సంబంధించిన చట్టాలపై అవగాహన కలిగి ఉండడం అవసరమని పేర్కొన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు అధికారులు బాలికల అభివృద్ధికి సహకరించాలని కోరారు. ప్రభుత్వం 33% రిజర్వేషన్ మహిళలకు కలిపిస్తున్న నేపథ్యంలో యువ బాలికలు గ్రామ స్థాయి నుండి కేంద్ర స్థాయి రాజకీయాల వరకు అవగాహనా చేసుకోవాలని అన్నారు. అదేవిధంగా అసెంబ్లీ, పార్లమెంట్ సమావేశాల్లో ప్రజాప్రతినిధులు మాట్లాడే తీరును నిశితంగా గమనించాలని అన్నారు. సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమని, ప్రతి బాలిక ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని విద్య, ఉపాధి, సేవా రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి రఘువరన్, సంబంధిత అధికారులు, విద్యార్థులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం పార్టీకి సీనియర్ గిరిజన నాయకుడు కేలోత్ బాల రాజీనామా.

**(పగడాల రామారావు ప్రజా తీర్పు గార్ల మండల ప్రతినిధి) మే 30**



గార్ల స్తానిక. మండల పరిధి పినిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన కేలోత్ బాల గత 35 సంవత్సరాలుగా సిపిఎం (జ్రూవీ) పార్టీలో నిబద్ధత కలిగిన కార్యకర్తగా, సీనియర్ నాయకుడిగా చురుకైన పాత్ర పోషిస్తున్న కేలోత్ బాల పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఈ మేరకు ఆయన తన రాజీనామా లేఖను పార్టీ అధిష్టానానికి పంపినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కేలోత్ బాల మాట్లాడుతూ... ముప్పై ఐదు ఏళ్లుగా పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటం చేశానని గుర్తు చేసుకున్నారు. అయితే, గత కొంతకాలంగా స్థానిక నాయకుల ప్రవర్తన, వారి ధోరణి అసంతృప్తికరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.

"స్థానిక నాయకత్వ పోకడలు నచ్చకే తీవ్ర మనస్తాపంతో పార్టీ వీడాల్సి వస్తోంది. పార్టీలో పాత తరం కార్యకర్తలకు, ప్రజా క్షేత్రంలో నిలబడే వారికి గుర్తింపు కరువైంది. అందుకే సిపిఎం పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నాను." --- కేలోత్ బాల

## ఈవీఎం గోదాం తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



**నిర్మల్ జిల్లా ప్రతినిధి,మే 30(ప్రజాతీర్పు ):**

కలెక్టరేట్ సమీపంలో గల ఈవీఎం గోదాం కేంద్రాన్ని సాధారణ తనిఖీల్లో భాగంగా శనివారం జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అన్ని రిజిస్టర్లను తనిఖీ చేశారు. సీసీ కెమెరాల పనితీరు పరిశీలించారు. పోలీసు సిబ్బంది నిరంతరం సీసీ కెమెరాలు పర్యవేక్షణతో మెరుగైన భద్రతను నిర్వహించాలని తెలిపారు. సిబ్బంది పటిష్ట అగ్నిమాపక వ్యవస్థ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఈ తనిఖీలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, అధికారులు రాజశ్రీ, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




## ఉద్యోగ విరమణ సన్మానం...

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) మే 30.**


పోలీస్ శాఖలో సుమారు 37 సంవత్సరాల పాటు విశిష్ట సేవలు అందించి, ప్రస్తుతం జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ ఉద్యోగ విరమణ పొందుతున్న ఏఎస్సై మహమ్మద్ రహూఫ్ ను జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పూలమాల వేసి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పోలీస్ ఉద్యోగం అనేది కేవలం విధి నిర్వహణ మాత్రమే కాకుండా ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే బాధ్యత అని, ఆ బాధ్యతను మహమ్మద్ రహూఫ్ విజయవంతంగా నిర్వర్తించారని ఎస్పీ తెలిపారు.విధి నిర్వహణలో ఆయన చూపిన క్రమశిక్షణ, నిబద్ధత యువ పోలీసు సిబ్బందికి ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు .ఉద్యోగ విరమణ అనేది సేవా జీవితానికి ముగింపు మాత్రమేనని, జీవితంలో కొత్త అధ్యాయానికి శ్రీకారం అని పేర్కొన్న ఎస్పీ గారు, ఇకపై కుటుంబ సభ్యులతో మరింత సమయం గడుపుతూ ఆరోగ్యవంతమైన, ఆనందభరితమైన జీవితం గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సైదులు ,సిబ్బంది పాల్గొని మహమ్మద్ రహూఫ్ శుభాకాంక్షలు తెలిపారు.



## మంథనిలో ఘనంగా మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

**మంథని, మే 30 (ప్రజాతీర్పు)**

మంథని అంబేడ్కర్ చౌరస్తాలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం రాత్రి 12 గంటలకు ప్రారంభమైన ఈ వేడుకల్లో భారీ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకుంటూ మంత్రి శ్రీధర్ బాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, గౌరవ ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అంబేడ్కర్ చౌరస్తా వద్ద సందడి వాతావరణంలో జరిగిన ఈ వేడుకలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. మంత్రి శ్రీధర్ బాబు ప్రజలకు మరింత సేవలు అందిస్తూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. జన్మదిన వేడుకల్లో పాల్గొన్న వారు మంత్రి నాయకత్వాన్ని కొనియాడుతూ ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.



## బదిలీపై వెళ్తున్న మేనేజర్లు సన్మానించిన కౌన్సిలర్లు

**(పొనకంటిఉపేందర్ రావు ప్రజాతీర్పుఇల్లందు) మే30**

ఇల్లందు: నాలుగు సంవత్సరాలుగా ఇల్లందు మున్సిపాలిటీ నందు మేనేజర్, కమిషనర్ గా వివిధ హోదాలలో పనిచేసిన షేక్ అంకుషావలి బదిలీపై మహబూబాద్ మున్సిపాలిటీ వెళ్తున్న తరుణంలో ఇల్లందు మున్సిపల్ పాలకవర్గం ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ కిరణ్ మిత్ర మాట్లాడుతూ మేనేజర్ అంకుశావళి మా పాలకవర్గం ఏర్పడి నాలుగు నెలలైనా ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా తెలియపరచి వారిని, అనుభవజ్ఞులైన మేనేజర్ ఇల్లందు నుండి మహబూబాద్ బదిలీ కావడం చాలా బాధగా ఉందని తెలిపారు. ఉద్యోగులకు ట్రాన్స్ఫర్లు కావడం సర్వసాధనమని తన అనుభవం ఎంతో ఉపయోగపడిందని తెలిపారు. ఈ కౌన్సిలర్ ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పెండెల రాజు, కౌన్సిలర్ కొర్లపాటి శివ కిరణ్, రంప రమ్య, కార్తీక్ పాల్గొన్నారు

# విశిష్ట సేవలకు ఘన సత్కారం

- పదవి విరమణ పొందుతున్న పోలీసు అధికారులకు వీడ్కోలు పలికిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిళ

**నిర్మల్ జిల్లా ప్రతినిధి,మే 30(ప్రజాతీర్పు ):**



నేడు పదవి విరమణ పొందనున్న జిల్లా పోలీసు అధికారులకు, సిబ్బందికి శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేసి, జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల వారిని ఘనంగా సత్కరించి, వీడ్కోలు పలికారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ 1983 లో గంగాధర్ కానిస్టేబుల్ గా నియామకమై, తర్వాత కాలంలో ఎస్సైగా పదోన్నతి పొంది, ప్రస్తుతం నిర్మల్ టౌన్ లో ఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్నారు.దాదాపుగా 43సంవత్సరాలు,1989 బ్యాచ్ కి చెందిన ఎస్.సుదర్శన్ (ఏ.ఎస్.ఐ) భైంసా టౌన్,37 సంవత్సరాలు,1989 బ్యాచ్ కి చెందిన ఎమ్.గణేష్(ఏ.ఎస్.ఐ),నిర్మల్ టౌన్,37 సంవత్సరాలు, 1990 బ్యాచ్ కి చెందిన కె.వి.రాజా రెడ్డి,(హెడ్ కానిస్టేబుల్), లోకేశ్వరం పోలీస్ స్టేషన్,36 సంవత్సరాలు,1990 బ్యాచ్ కి చెందిన బి.మల్లేశ్వర్(హెడ్ కానిస్టేబుల్), మామడ పోలీసు స్టేషన్,36 సంవత్సరాలు పోలీసు శాఖలో విశిష్ట సేవలు అందించి నేడు పదవి విరమణ చేయడం తీరని లోటు అన్నారు. వారు పోలీసు శాఖకు అందించిన సేవలు మారువలేనివని వారి సేవలను కొనియాడారు. రిటైర్మెంట్ అనంతరం పోలీసు శాఖ నుండి వారికి రావలసిన అన్నిరకాల రిటైర్మెంట్ బెన్ఫిట్స్ సకాలంలో అందేవిధంగా చూస్తామని, రిటైర్మెంట్ అనంతరం కూడా ఆ భగవంతుడు ఆయురారోగ్యాలు ఇవ్వాలని, మిగిలిన శేష జీవితం అతని కుటుంబంతో సంతోషంగా, ఆరోగ్యంగా గడపాలని కోరుకుంటున్నాను అని అన్నారు. జిల్లా పోలీస్ శాఖ తరపున వారికి, వారి కుటుంబాలకు ఎల్లవేళలా సహాయ, సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపిఎస్ తో పాటు జిల్లా అదనపు ఎస్పీ ఉపేందర్ రెడ్డి, ఏవో యూనస్ అలీ, ఆర్.ఐ రామ్ నిరంజన్ రావ్, ఇతర పోలీసు సిబ్బంది,రిటైర్డ్ అవుతున్న కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## నిర్మల్ జిల్లాలో తెలంగాణ రాజ్యాధికార పార్టీలోకి భారీ చేరికలు

### లోకేశ్వరం మండల అధ్యక్షుడిగా కొండేటి రవి నియామకం

**(కపిల్ వాగ్మారే సిఆర్ కే,ప్రజా తీర్పు భైంసా) మే 30**

నిర్మల్ జిల్లాలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ బలోపేతం దిశగా కీలక అడుగులు వేస్తోంది. లోకేశ్వరం మండలం కేంద్రంలో శనివారం నిర్వహించిన,కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు, మాజీ సర్పంచులు, ప్రజాప్రతినిధులు తెలంగాణ రాజ్యాధికార పార్టీలో చేరారు. జిల్లా అధ్యక్షుడు గైని సాయి మోహన్,ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో చేరిన నాయకులకు పార్టీ కండువాలు కప్పి ఘనంగా ఆహ్వానించారు. ఈసందర్భంగాపార్టీ విస్తరణలో భాగంగా కొండేటి రవిని లోకేశ్వరం మండల అధ్యక్షుడిగా, నియమిస్తూ జిల్లా కమిటీ అధికారికంగా ప్రకటించింది. ఆయనకు పార్టీ బాధ్యతలను అప్పగించి నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గైని సాయి మోహన్ మాట్లాడుతూ,తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆశయాలు,ప్రజా సంక్షేమ విధానాలకు ఆకర్షితులై జిల్లాలో పెద్ద సంఖ్యలో నాయకులు,కార్యకర్తలు పార్టీలో చేరుతున్నారని తెలిపారు. రాబోయే రోజుల్లో పార్టీని గ్రామ గ్రామాన విస్తరించి మరింత బలోపేతం చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శిజెడ్లోడ్ శంకర్,తో పాటు ఉపసర్పంచ్ దేవేందర్, వార్డు సభ్యుడు సతీష్ రెడ్డి, రాజు,చిన్నయ్య,నర్సారెడ్డి, శ్రీనివాస్,దేవన్న,సాయన్న, రత్నయ్య,గంగా రెడ్డి,చరణ్, భూమన్న తదితరులు పాల్గొన్నారు. ఈ భారీ చేరికలు మరియునూతన, నియామకాలతో నిర్మల్ జిల్లా, ముఖ్యంగా లోకేశ్వరం మండలంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం నెలకొన్నట్లు పార్టీ నాయకులు తెలిపారు.

## చట్టసభల పనితీరుపై విద్యార్థి దశ నుండే అవగాహన అవసరం

### జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

**నిర్మల్ జిల్లా ప్రతినిధి,మే 30(ప్రజాతీర్పు ):**



ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక లో భాగంగా శనివారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో మహిళా వారోత్సవాలు, స్నేహ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన విద్యార్థుల నమూనా పార్లమెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ముఖ్య అతిగా పాల్గొన్నారు. విద్యార్థులు నిర్వహిస్తున్న మాక్ పార్లమెంట్ ను తిలకించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థి దశ నుంచే దేశ రాజ్యాంగం, ప్రజాస్వామ్య వ్యవస్థలు, చట్టసభల పనితీరుపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. భవిష్యత్తులో ఉత్తమ నాయకులుగా ఎదగడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ నమూనా పార్లమెంట్‌లో విద్యార్థులు ప్రధానమంత్రి, స్పీకర్, ప్రతిపక్ష నాయకులు, కేంద్ర మంత్రుల పాత్రలను ఎంతో సమర్థవంతంగా పోషించారు. మహిళా స్నేహ కార్యక్రమంలో భాగంగా సమాజంలో మహిళల భద్రత, విద్య, సమాన హక్కుల సాధనపై సభలో బిల్లును ప్రవేశపెట్టి లోతుగా చర్చించారు. ప్రజా సమస్యలపై ప్రతిపక్షాల పాత్రల్లోని విద్యార్థులు వేసిన ప్రశ్నలకు, మంత్రుల పాత్రల్లోని విద్యార్థులు సమాధానాలు ఇచ్చారు. నమూనా పార్లమెంట్ కార్యక్రమానికి సంబంధించి, కలెక్టర్, విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి వారి పరిజ్ఞానాన్ని పరిశీలించారు. నమూనా పార్లమెంట్‌లో ఆసక్తిగా పాల్గొని ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి విజయలక్ష్మి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## తండ్రిని పోషించని కొడుకులపై ఫిర్యాదు

**(కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్) మే 30**

జగిత్యాల మండలం శంకులపల్లి గ్రామం శివాజి వాడ కు చెందిన సంఘవేణి శంకర్( 61)అనే వృద్ధుడు తన కన్న కొడుకులు ఉద్యోగాలు చేసుకుంటూ పోషించడం లేదని, ఇంట్లోంచి వెళ్లి పొమ్మని వేధింపులకు గురి చేస్తున్నారని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ను ఆశ్రయించారు. ఈ మేరకు ఆ వృద్ధ తండ్రి సీనియర్ సిటిజెన్స్ అధ్యక్షులు హరి అశోక్ కుమార్ సాయం తో శనివారం ఆర్డీవో పి. మధు సూదన్ కు ఫిర్యాదు చేయగా ప్రభుత్వ ఉద్యోగుల తల్లి దండ్రుల పోషణ చట్టం కింద కేసు నమోదు చేశారు. అనంతరం అ వృద్ధ తండ్రి సీనియర్ సిటిజెన్స్ కార్యాలయంలో విలేకరుల కు తన గోడు వినిపించారు. తన పెద్ద కొడుకు లీలాధర్ మగ్గిడి ఎస్టీ గురుకుల పాఠశాల లో ఉపాధ్యాయుడిగా, చిన్న కొడుకు సూర్యనారాయణ బ్యాంకు మేనేజర్ గా పని చేస్తూ నన్ను పోషించడం లేదని, వైద్య ఖర్చులు పెట్టక పోగా పెద్ద కొడుకు ఇంట్లోంచి వెళ్లిపొమ్మని వేధింపులకు గురి చేస్తున్నాడని తనకు నెలకు రూ. 10 వేలు చొప్పున ఇద్దరు కొడుకుల నుంచి పోషణ వైద్య ఖర్చులు ఇప్పించాలని కలెక్టర్, ఎస్పీ,ఆర్డీ ఓ,లను కోరారు. వృద్ధుని వెంట సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్, ఉపాధ్యక్షులు వెల్ముల ప్రకాష్ రావు, వృద్ధుల సంరక్షణ కాన్సిలియేషన్ అధికారులు పి. సి.హన్మంత్ రెడ్డి, గౌరి శెట్టి విశ్వ నాతం, ఎం. డి. యా కూబ్ పాల్గొన్నారు.

## ఈసెట్-2026 ఫలితాల్లో అభినవ్ ప్రతిభ

**సిద్దిపేట మే 30(ప్రజా తీర్పు ప్రతినిధి ):**



ఇంజనీరింగ్ డిగ్రీ రెండో సంవత్సరంలో ప్రవేశాలు కల్పించేందుకు నిర్వహించిన తెలంగాణ ఈసెట్–2026 ఫలితాల్లో సిద్దిపేట పట్టణం కాళ్లకుంట కాలనీకి చెందిన గోనె మార్కండేయులు–మమతల కుమారుడు గోనె అభినవ్ ప్రతిభ కనబరిచారు. శుక్రవారం విడుదలైన ఈసెట్ ఫలితాల్లో సిఎస్ సి బ్రాంచ్ లో రాష్ట్రస్థాయిలో 348 ర్యాంకు దక్కించుకున్నారు. ఓవరాల్ గా 663 ర్యాంకు దక్కింది. ఈ సెట్ ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచిన అభినవ్ ను పలువురు అభినందించారు. తన కొడుకు సాధించిన ర్యాంకు పట్ల తల్లిదండ్రులు సంతోషం వెలిబుచ్చారు.

# అశ్వారావుపేటలో జిల్లా కలెక్టర్ అంకిత్ విస్తృత పర్యటన

- జూన్ 2 నాటికి ఇందిరమ్మ ఇండ్లు గృహప్రవేశాలకు సిద్ధం చేయాలి – జిల్లా కలెక్టర్ అంకిత్

**జక్కుల రాంబాబు, భద్రాద్రి కొత్తగూడెం రూరల్, మే 30(ప్రజా తీర్పు )**



అశ్వారావుపేట పర్యటనలో భాగంగా శనివారం జిల్లా కలెక్టర్ అంకిత్ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులు, తహసీల్దార్ కార్యాలయం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించి అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. అశ్వారావుపేటలో నిర్మాణంలో ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల పనులను కలెక్టర్ పరిశీలించారు. నిర్మాణ ప్రాంతాన్ని సందర్శించి పనుల నాణ్యత, పురోగతి, భవనాల నమూనా మ్యాపులను పరిశీలించారు. విద్యార్థులకు భవిష్యత్తులో అత్యుత్తమ విద్యా వాతావరణం కల్పించేలా అన్ని ప్రమాణాలు పాటిస్తూ నిర్మాణాలు చేపట్టాలని అధికారులకు సూచించారు. పాఠశాల ప్రాంగణానికి అనుసంధాన రహదారులు, అంతర్గత రోడ్లు, విద్యుత్ సరఫరా, తాగునీరు తదితర మౌలిక సదుపాయాల కల్పనలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పిల్లల ఉజ్వల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా సమీకృత గురుకులాలను నిర్మిస్తోందన్నారు. ప్రపంచ స్థాయి విద్యను అందించి విద్యార్థులను భవిష్యత్ సవాళ్లకు సిద్ధం చేసే లక్ష్యంతో ఈ విద్యాసంస్థలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఐదు యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని, నిర్ణీత గడువులోగా నాణ్యతతో పనులు పూర్తి చేసి వచ్చే విద్యా సంవత్సరం నాటికి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. అనంతరం అశ్వారావుపేట తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. భూ భారతి, సాదా బైనామా, భూ సర్వేలకు సంబంధించిన దరఖాస్తులు, వాటి పరిష్కార పురోగతిని తహసీల్దార్ కిషోర్‌ను అడిగి తెలుసుకున్నారు. ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను నిర్దేశిత సమయంలో పరిష్కరించి సకాలంలో సేవలు అందించాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా పరిష్కరించాలని సూచించారు. అలాగే అశ్వారావుపేట మండలంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ పురోగతిని సమీక్షించారు. రైతులు తమ ధాన్యాన్ని విక్రయించే ప్రక్రియలో ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా కొనుగోలు కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించి రైతులకు మెరుగైన సేవలు అందించాలని తెలిపారు. తహసీల్దార్ కార్యాలయానికి వచ్చిన ప్రజలతో నేరుగా మాట్లాడిన కలెక్టర్ వారి సమస్యలు, ఫిర్యాదులను తెలుసుకున్నారు. ప్రజల వినతులను సానుకూలంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు పారదర్శకంగా, బాధ్యతాయుతంగా సేవలు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డులో లబ్ధిదారులు నిర్మించుకుంటున్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడి నిర్మాణాల పురోగతి, ఎదురవుతున్న సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. అశ్వారావుపేట మండలంలో మొత్తం 957 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా, వాటిలో 926 ఇండ్ల నిర్మాణాలు ప్రారంభమయ్యాయని అధికారులు వివరించారు. వీటిలో 123 ఇండ్లు బేస్ లెవల్‌లో, 189 ఇండ్లు రూఫ్ లెవల్‌లో, 403 ఇండ్లలో స్లాబ్ పనులు పూర్తికాగా, 200 ఇండ్ల నిర్మాణాలు పూర్తయ్యాయి. ఇంకా 31 ఇండ్ల నిర్మాణాలు ప్రారంభం కాలేదని తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో 136 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా, 129 ఇండ్ల నిర్మాణాలు ప్రారంభమై, 52 ఇండ్లు పూర్తయ్యాయని అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పూర్తయిన మరియు చివరి దశలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను జూన్ 2వ తేదీన గృహప్రవేశాలకు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఇంకా నిర్మాణాలు ప్రారంభం కాని ఇండ్లను వెంటనే గ్రౌండింగ్ చేసి పనులు ప్రారంభించాలని సూచించారు. లబ్ధిదారులకు అవసరమైన సాంకేతిక, పరిపాలనా సహకారం అందిస్తూ నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ప్రభుత్వం పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని విజయవంతం చేయడంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని కలెక్టర్ సూచించారు. అలాగే ప్రభుత్వం చేపడుతున్న విద్యా, గృహ నిర్మాణ, రెవెన్యూ సేవల కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో తహసీల్దార్ కిషోర్, మున్సిపల్ కమిషనర్ దిలీప్ రెడ్డి, హౌసింగ్ ఏఈ మదన్ కుమార్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



## వరద ముప్పు నివారణకు ముందస్తు చర్యలు

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు) మే 30**

ఇల్లందు:రానున్న వర్షాకాలంలో పట్టణ ప్రజలకు వరదల వలన ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఇల్లందు మున్సిపల్ పాలకవర్గం అధికారులకు సూచించింది. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ సాధారణ కౌన్సిల్ సమావేశం అత్యంత ప్రాధాన్యతతో కూడిన వాతావరణంలో జరిగింది. ఈ సమావేశంలో పట్టణ అభివృద్ధి, ప్రజారోగ్యానికి సంబంధించిన 9 ముఖ్యాంశాలతో కూడిన తీర్మానాలను కౌన్సిలర్లు ఏకగ్రీవంగా ఆమోదించారు. ముఖ్యంగా పట్టణంలోని బుగ్గవాగు పరిసర ప్రాంతాల్లో వరద ముప్పు పొంచి ఉన్న లోతట్టు ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని కౌన్సిల్ నిర్ణయించింది. భారీ వర్షాలు కురిసినప్పుడు ప్రజలకు ఇబ్బంది కలగకుండా డ్రైనేజీల పూడికతీత, ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై పాలకవర్గం, అధికారులు సుదీర్ఘంగా చర్చించి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బదిలీపై వెళ్తున్న అధికారులకు వీడ్కోలు:సమావేశం అనంతరం,ఇల్లందుమున్సిపాలిటీలో సుదీర్ఘ కాలం సేవలందించి బదిలీపై వెళ్తున్న మున్సిపల్ మేనేజర్ అంకు షావలి, మున్సిపల్ ఫిట్టర్ ఉట్ల ఈశ్వరయ్య, జవాన్ మాట్ల శ్రీనులను మున్సిపల్ పాలకవర్గం, అధికారులు ఘనంగా సత్కరించారు. విపత్కర పరిస్థితుల్లో వారు అందించిన సేవలను కొనియాడుతూ, శాలువాలు కప్పి జ్ఞాపికలతో సన్మానించి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్, వైస్ చైర్మన్ పెండేల రాజు, కౌన్సిలర్లు కొర్లపాటి శివ కిరణ్, మెరుగు కార్తీక్, రంప రమ్య, దండు సారయ్య, కో–ఆప్షన్ సభ్యులు మడుగు సాంబమూర్తి, పత్రి స్వర్ణలత, మున్సిపల్ కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్, డి ఈ మురళి, ఏఈ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ధరల పెంపుపై సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ నిరసన

**ఖానాపూర్, మే 30(ప్రజా తీర్పు ప్రతినిధి):**

కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ ఆధ్వర్యంలో నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో నిరసన ర్యాలీ నిర్వహించారు. దేశవ్యాప్త పిలుపులో భాగంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పెరిగిన ఇంధన ధరల వల్ల సామాన్య ప్రజలపై ఆర్థిక భారం పెరిగిందని, నిత్యావసర వస్తువుల ధరలు కూడా అధికమయ్యాయని నాయకులు పేర్కొన్నారు. పెంచిన ధరలను తక్షణమే తగ్గించి ప్రజలకు ఉపశమనం కల్పించాలని సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ నాయకులు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



## వరి ధాన్యం ప్రక్రియ నిబంధనల ప్రకారం చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**(వి.వెంకటేష్,ప్రజా తీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) మే 30**

రైతు సంక్షేమంలో ప్రభుత్వం చేపట్టిన కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు, నిల్వ, రవాణా ప్రక్రియలను నిబంధనల ప్రకారం సమర్థవంతంగా నిర్వహించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎ సి సి ప్రాంతంలో గల హనుమాన్ రైస్ మిల్లును సందర్శించి ధాన్యం దిగుమతి, నిల్వ ప్రక్రియలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దాన్యం నిల్వ, తరలింపులో ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, రైతులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ప్రభుత్వం నిర్దేశిత సమయానికి అనుగుణంగా ధాన్యం ప్రక్రియను వేగవంతం చేయాలని, లక్ష్యాలను త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. మందమర్రి మండల కేంద్రంలోని శ్రీ వాసవి, అంబికా సాయి, సప్తగిరి రైస్ మిల్లులతో పాటు సారంగపల్లి, పొన్నారం గ్రామాలలో గల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల తహసిల్దార్ సతీష్ కుమార్ తో కలిసి సందర్శించి ధాన్యం కొనుగోలు, నిల్వ, ధాన్యం దిగుమతి, సి ఎం ఆర్ ప్రక్రియలను పరిశీలించారు. రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందని, కొనుగోలు ప్రక్రియను ఎలాంటి అవాంతరాలు లేకుండా పారదర్శకంగా, వేగంగా నిర్వహించాలని తెలిపారు. ఈ క్రమంలో కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు త్రాగునీరు, నీడ సౌకర్యాలు కల్పించడంతో పాటు గోనె సంచులు, టార్పాలిన్ కవర్లు, తూకం యంత్రాలు, ప్యాడీ క్లీనర్లను అందుబాటులో ఉంచాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నుండి వచ్చిన ధాన్యాన్ని గోదాములలో నిల్వ చేయాలని తెలిపారు. కొనుగోలు చేసి తరలించిన మొక్కజొన్నలను సైతం గోదాములలో నిలువ చేయాలని తెలిపారు. అనంతరం నస్పూర్ మండలంలో గల స్టేట్ వేర్ హౌస్ కార్పొరేషన్ గోదామును మండల తహసిల్దార్ సంతోష్ కుమార్ తో కలిసి సందర్శించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గుమ్మునూర్ గ్రామపంచాయితీలో మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు..

- పిల్లలకు దుస్తుల పంపిణీ.. బడిబాట కార్యక్రమం.. మొక్కల నాటడం

**మంథని, మే 30 (ప్రజాతీర్పు)**



గుమ్మునూర్ గ్రామపంచాయితీలో మంత్రి శ్రీధర్ బాబు జన్మదినాన్ని పురస్కరించుకుని పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో "అమ్మ మాట -- అంగన్వాడి బాట" కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు కొత్త దుస్తులు పంపిణీ చేస్తూ బడిబాట కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం గ్రామపంచాయితీ పాలకవర్గ సభ్యులు, కార్యదర్శి అనూజాతో కలిసి పండ్ల మొక్కలను నాటారు. రాబోయే రోజుల్లో గ్రామంలో మరో 10 వేల పండ్ల మొక్కలు నాటాలని పాలకవర్గం తీర్మానించింది. కార్యక్రమంలో భాగంగా మంత్రి జన్మదిన కేక్‌ను కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధి, ప్రజాసేవ లక్ష్యంగా పనిచేస్తూ ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా సమర్థవంతమైన పాలన అందిస్తామని, గ్రామాన్ని ఆదర్శ గ్రామపంచాయితీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని గ్రామపంచాయితీ ప్రతినిధులు ప్రతిజ్ఞ చేశారు. మంత్రి శ్రీధర్ బాబు ఆశీస్సులతో గ్రామాభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చెరుకుతోట సురేష్, కార్యదర్శి అనూజా, ఉప సర్పంచ్ నక్క కుమార్, వార్డు సభ్యులు సంబోజి లక్ష్మి, నల్లి స్రవంతి, బందెల కవిత, బందెల ప్రభాకర్, సుంకరి మాధవి, పత్తి స్వప్న, ధరణి మహేందర్, అంగన్వాడి టీచర్ కమలతో పాటు పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.

# మక్కల కొనుగోళ్లలో రాష్ట్రంలో అగ్రస్థానంలో నిర్మల్ జిల్లా

- వరి కొనుగోళ్లు వేగవంతం
- ప్రతి గింజను కొనుగోలు చేస్తాం రైతులు ఆందోళన చెందవద్దు
- జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

**నిర్మల్ జిల్లా ప్రతినిధి,మే 30(ప్రజాతీర్పు ):**




జిల్లాలో యాసంగి సీజన్‌కు సంబంధించిన మక్కలు, వరి, జొన్నల కొనుగోళ్లు రవాణా ప్రక్రియలు వేగవంతంగా కొనసాగుతున్నాయని, రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు.శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ధాన్యం కొనుగోళ్లపై నిర్వహించిన విలేకరుల సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా మొక్కజొన్న, వరి, జొన్నల కొనుగోలు ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేస్తామని అన్నారు. సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో కొనుగోళ్లను నిరంతరం పర్యవేక్షిస్తున్నారని తెలిపారు.

### మక్కల కొనుగోళ్లలో రికార్డు

మే 31 నాటికి 1.10 లక్షల మెట్రిక్ టన్నుల మక్కలను కొనుగోలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నప్పటికీ, ప్రభుత్వ మద్దతు ధర క్వింటాలుకు రూ.2,400 ఉండటంతో రైతులు పెద్ద ఎత్తున కొనుగోలు కేంద్రాలకు పంటను తీసుకువచ్చారని తెలిపారు. బహిరంగ మార్కెట్లో క్వింటాలుకు రూ.1,700--1,800 మాత్రమే లభిస్తుండగా, ప్రభుత్వ కొనుగోళ్ల ద్వారా రైతులకు అధిక లాభం చేకూరిందన్నారు. రైతుల విజ్ఞప్తి మేరకు కేంద్రాలకు వచ్చిన ప్రతి గింజను కొనుగోలు చేయడం ద్వారా మే 30 నాటికే 1.61 లక్షల మెట్రిక్ టన్నుల మక్కల కొనుగోలు పూర్తిచేసి రాష్ట్రంలోనే నిర్మల్ జిల్లా అగ్రస్థానంలో నిలిచిందని కలెక్టర్ పేర్కొన్నారు.

### మక్కల రవాణా శరవేగం

ఇప్పటివరకు 1.34 లక్షల మెట్రిక్ టన్నుల మక్కలను గోదాములకు తరలించగా, సుమారు 30 వేల మెట్రిక్ టన్నులు మాత్రమే కేంద్రాల్లో మిగిలి ఉన్నాయని తెలిపారు. రోజుకు 5 నుంచి 6 వేల మెట్రిక్ టన్నుల చొప్పున రవాణా కొనసాగుతోందని, జూన్ 2 నాటికి ఈ ప్రక్రియ పూర్తవుతుందని వెల్లడించారు. వర్షాల నేపథ్యంలో మక్కలు తడిసి మొలకెత్తే ప్రమాదం ఉన్నందున వరి కంటే మక్కల రవాణాకే ప్రాధాన్యత ఇస్తున్నామని, ఒక్క కిలో కూడా నష్టం జరగకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

### వరి కొనుగోళ్లు ముమ్మరం

జిల్లాలో 1.80 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు లక్ష్యం కాగా, ఇప్పటివరకు 1.08 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. గతేడాది కూడా ఇదే స్థాయిలో కొనుగోళ్లు జరిగాయని గుర్తు చేశారు. ఇప్పటివరకు 80 నుంచి 85 వేల మెట్రిక్ టన్నుల వరిని గోదాములకు తరలించామని, ప్రస్తుతం రోజుకు 6 నుంచి 7 వేల మెట్రిక్ టన్నుల వరి రవాణా జరుగుతోందన్నారు. మక్కల రవాణా పూర్తయిన తర్వాత అదనపు లారీలు, హమాలీలను వరి రవాణాకు వినియోగించి రోజువారీ సామర్థ్యాన్ని 9 వేల మెట్రిక్ టన్నుల వరకు పెంచుతామని తెలిపారు.

### వర్షాలపై ముందస్తు చర్యలు

రుతుపవనాల ప్రభావంతో వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక అమలు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. రోడ్లపై, లోతట్టు ప్రాంతాల్లో నిల్వ ఉన్న ధాన్యాన్ని గుర్తించి రక్షణ చర్యలు చేపట్టామని, ఇప్పటివరకు ఒక్క బస్తా ధాన్యం కూడా తడవలేదని చెప్పారు. ఒకవేళ భారీ వర్షాలు కురిసినా ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు ఎలాంటి భయాందోళనలకు గురికావద్దని స్పష్టం చేశారు.

### జొన్నల కొనుగోళ్లకు సన్నద్ధం

జిల్లాలో జొన్నల కొనుగోలు కోసం 13 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మక్కల కొనుగోళ్లు పూర్తయిన వెంటనే జొన్నల కొనుగోళ్లను ముమ్మరం చేయనున్నట్లు చెప్పారు. క్వింటాలుకు రూ.3,700 మద్దతు ధరతో మార్క్‌ఫెడ్ ద్వారా 35 వేల నుంచి 40 వేల మెట్రిక్ టన్నుల జొన్నల కొనుగోళ్లు చేపట్టనున్నట్లు వెల్లడించారు.

జొన్నల నిల్వ కోసం ఇప్పటికే 20 నుంచి 25 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాములను సిద్ధం చేశామని, జూన్ 10 లేదా 11 నాటికి కొనుగోళ్లు, రవాణా పూర్తవుతాయని తెలిపారు.

### గోదాముల సామర్థ్యం పెంపు

భారీ స్థాయిలో పంట కొనుగోళ్లు జరుగుతున్న నేపథ్యంలో గోదాముల కొరత తలెత్తకుండా జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టిందని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో 1.90 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాములను అందుబాటులో ఉంచామని పేర్కొన్నారు. లోకేశ్వరం, కడెం మండలాల్లో అదనపు గోదాములను గుర్తించి వినియోగంలోకి తీసుకువచ్చామని, రైతుల పంట భద్రతకు పూర్తి స్థాయిలో చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, మార్క్‌ఫెడ్ డీఎం మహేష్, డిపిఆర్ఓ విష్ణువర్ధన్, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




## గెజిటెడ్ హెడ్‌మాస్టర్ల సమస్యల పరిష్కారం వరకు అండగా ఉంటాం

: ఎమ్మెల్సీ మల్క కొమరయ్య

**హైదరాబాద్, మే 30 (ప్రజా తీర్పు):**

గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సమస్యలు పరిష్కారమయ్యే వరకు తమ పూర్తి మద్దతు ఉంటుందని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య భరోసా ఇచ్చారు. తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం తెలంగాణ స్టేట్ గెజిటెడ్ హెడ్‌మాస్టర్స్ అసోసియేషన్ (టీఎస్‌జీహెచ్ఎంఏ) ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్ ధరణా చౌక్‌లో నిర్వహించిన ధర్నాకు ఆయన హాజరై సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన మల్క కొమరయ్య, తెలంగాణ ఏర్పాటైనప్పటి నుంచి విద్యారంగాన్ని పాలక ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని విమర్శించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగానికి తగిన ప్రాధాన్యం ఇవ్వడంలో విఫలమయ్యాయని ఆరోపించారు. ఒకప్పుడు రాష్ట్ర బడ్జెట్‌లో 10 శాతం వరకు ఉన్న విద్యారంగ కేటాయింపులు ప్రస్తుతం 7 నుంచి 8 శాతానికి తగ్గడం ప్రభుత్వాల నిర్లక్ష్యానికి నిదర్శనమని పేర్కొన్నారు.

### విద్యారంగంపై ప్రభుత్వం దృష్టి సారించాలి:

ముఖ్యమంత్రి వద్దే విద్యాశాఖ ఉన్నప్పటికీ విద్యారంగ సమస్యలు పరిష్కారం కాకపోవడం విచారకరమన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందిస్తామని చెబుతున్న ప్రభుత్వం, రెండు దశాబ్దాలుగా పదోన్నతులు లేకుండా ఒకే హోదాలో పనిచేస్తూ పదవీ విరమణ పొందుతున్న గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

### 20 ఏళ్లుగా పదోన్నతులు లేకపోవడం అన్యాయం:

ఇతర శాఖల్లో రెండు నుంచి ఐదేళ్లకోసారి పదోన్నతులు, బదిలీలు జరుగుతుంటే, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులకు 20 ఏళ్లకు పైగా పదోన్నతులు, బదిలీలు లేకపోవడం తీవ్ర అన్యాయమని అన్నారు. రాష్ట్రంలోని 33 జిల్లాలకు గాను కేవలం 12 మంది మాత్రమే రెగ్యులర్ జిల్లా విద్యాశాఖ అధికారులుగా ఉండటం, 76 రెవెన్యూ డివిజన్లలో ఒక్క రెగ్యులర్ ఉప విద్యాశాఖ అధికారి కూడా లేకపోవడం, 635 మండలాలకు గాను కేవలం 15 మంది మాత్రమే రెగ్యులర్ మండల విద్యాశాఖ అధికారులు ఉండటం విద్యారంగ పరిస్థితికి అద్దం పడుతోందని పేర్కొన్నారు.

### సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా:

గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల న్యాయమైన పోరాటానికి బీజేపీ ఎమ్మెల్సీగా తన పూర్తి మద్దతు ఉంటుందని మల్క కొమరయ్య స్పష్టం చేశారు. పదోన్నతులు, ఖాళీ పోస్టుల భర్తీ, మండల విద్యాశాఖ అధికారుల నియామకాలు తదితర సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యే వరకు తమ పోరాటం కొనసాగుతుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టీపీయూఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వొడ్నాల రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి తెల్కపల్లి పెంటయ్య, టీఎస్‌జీహెచ్ఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు రాజా గంగారెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిరిధర్ గౌడ్, రాష్ట్ర కోశాధికారి తుకారాం, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, జిల్లా అధ్యక్షులు, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## కాలుష్య నీటిని తాగి ఐదు నెలలకె గేద పిండం ప్రసవం

ఆవేదన వ్యక్తం చేసిన రైతు చిట్ల జనార్ధన్

**పటాన్ చేరు మే 30 (ప్రజాతీర్పు)**



సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం గడ్డపోతారం మున్సిపల్ పరిధిలోని కాజిపల్లి గ్రామంలో కాలుష్య వ్యర్థ జలాల నీటిని తాగి ఐదు నెలలకే గేదె ప్రసవించిందని రైతు వాపోయారు. గడ్డపోతారం మున్సిపల్ పరిధిలోని కాజిపల్లి గ్రామానికి చెందిన రైతు చిట్ల జనార్దన్ మాట్లాడుతూ 25 ఏళ్లుగా తను పాడి పశు పోషణ చేస్తున్నానని ఇటీవల గడ్డపోతారం అయ్యమ్మ చెరువు కాలుష్య వ్యర్థ జలాలను వదలడంతో కాలుష్య నీరు ధర్మి చెరువులో చేరడంతో తనకు సంబంధించిన గేదలు చెరువు పరిసర ప్రాంతాల్లో మేతకు వెళ్తాయని ఆ కాలుష్యం నీటిని తాగి 9 నెలలకు ప్రసవించాల్సిన తన గేద ఐదు నెలలకే మృతి చెందిన పిండంతో ప్రసవించిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాలుష్యం కారణంగా గేదల్ని నమ్ముకుని జీవనం సాగిస్తున్న తమకు తీవ్ర నష్టం వాటిల్లిందని వాపోయారు. గేదెను కొనాలంటే 1,50,000 ఉంటుందని స్థానిక నాయకులు స్పందించి తమను ఆదుకోవాలని జనార్ధన్ కోరారు.



## మైనింగ్ స్టాఫ్ సమస్యల పరిష్కారానికి ఏఐటియుసి కృషి

జూన్‌లో జరిగే స్ట్రక్చర్ సమావేశాల్లో యాజమాన్యంతో చర్చిస్తాం: వాసిరెడ్డి సీతారామయ్య

**గోదావరిఖని, మే 30 ,(ప్రజా తీర్పు):**

సింగరేణి మైనింగ్ స్టాఫ్ ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి జూన్ నెలలో యాజమాన్యంతో జరిగే స్ట్రక్చర్ సమావేశాల్లో సమగ్రంగా చర్చించి పరిష్కార మార్గాలు సాధించేందుకు ఏఐటియుసి కృషి చేస్తుందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య తెలిపారు. శుక్రవారం రాత్రి గోదావరిఖనిలోని భాస్కర్‌రావు భవన్‌లో నిర్వహించిన రామగుండం రీజియన్ మైనింగ్ స్టాఫ్ జనరల్ బాడీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సింగరేణిలో 2016--17 బ్యాచ్‌కు చెందిన మైనింగ్ స్టాఫ్‌కు ప్రమోషన్ల అంశం చాలా కాలంగా పెండింగ్‌లో ఉందని, ఈ సమస్య పరిష్కారానికి మైనింగ్ స్టాఫ్ అభిప్రాయాలను సేకరించేందుకు సింగరేణి వ్యాప్తంగా జనరల్ బాడీ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మైనింగ్ స్టాఫ్‌కు గత పదేళ్లుగా సరైన ప్రమోషన్లు లేకపోవడం వల్ల ఉద్యోగుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందని పేర్కొన్నారు. జూన్‌లో యాజమాన్యంతో జరిగే స్ట్రక్చర్ సమావేశాల్లో ప్రమోషన్ల విధానం, క్రమశిక్షణ చర్యల కారణంగా నిలిచిపోయిన ఇంక్రిమెంట్లు, పెరుగుతున్న పని భారం తదితర అంశాలను ప్రధానంగా ప్రస్తావించి పరిష్కారం కోసం ఒత్తిడి తీసుకువస్తామని చెప్పారు. ఉద్యోగుల హక్కుల పరిరక్షణతో పాటు వారి భవిష్యత్తుకు భరోసా కల్పించేలా ఏఐటియుసి నిరంతరం పోరాటం చేస్తుందని సీతారామయ్య స్పష్టం చేశారు. మైనింగ్ స్టాఫ్ నాయకుడు శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శులు మడ్డి ఎల్లాగౌడ్, వై.వి.రావు, నాయకులు రంగు శ్రీను, గందం సాంబశివరావు, పల్లె క్రాంతికుమార్, ఎస్.వెంకట్‌రెడ్డి, వినయ్, పెర్క మహేందర్, పి.రవి తదితరులతో పాటు రామగుండం రీజియన్‌కు చెందిన మైనింగ్ స్టాఫ్ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## విశ్వహిందూ పరిషత్ గొల్లపెల్లి మండల అధ్యక్ష పదవి నియామకం.

**(కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్) మే 30**

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండల కేంద్రం లో స్థానిక శ్రీ కల్యాణ రామచంద్ర స్వామి దేవస్థానం ఆవరణలో శనివారం విశ్వహిందు పరిషత్ జిల్లా అధ్యక్షులు బోయిని పద్మాకర్, జిల్లా కార్యదర్శి కస్తూరి రాజన్న,ప్రకాండ అధ్యక్షులు శతల్ల లక్ష్మణ్, ఆధ్వర్యంలో గొల్లపెల్లి మండల అధ్యక్షులు గా ఎనగందుల రమేష్,ను జిల్లా కమిటీ సూచనల మేరకు నియమించడం జరిగింది.అనంతరం నూతన మండల అధ్యక్షులు ఎనగందుల రమేష్ మాట్లాడుతు నా పై నమ్మకం ఉంచి మండల అధ్యక్ష పదవి ఇచ్చినందుకు జిల్లా కమిటీకి కృతజ్ఞతలు తెలుపుతూ ధర్మ రక్షణ కోసం ఎల్లవేళలా పని చేస్తాను,అన్ని అన్ని గ్రామాల్లో విశ్వహిందూ పరిషత్ ను బలోపేతం చేస్తానని,మతమార్పిడులు, గోవధ,జరగకుండా చూస్తా అని దేశం, ధర్మం కోసం పోరాడుతనని తెలిపారు.ఈ కార్యక్రమం లో గోరక్ష మండల అధ్యక్షులు జంగిలి సత్యం వీ.హే.పి సీనియర్ నాయకులు, కార్యకర్తలు, గ్రామప్రజలు,పాల్గొనడం జరిగింది.



## జీడీకే-11వ ఇంక్లైన్ పిట్ ఇంజనీర్ రాందాస్‌కు ఘన సన్మానం

- పదవీ విరమణ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ఏఐటియుసి నాయకులు

**గోదావరిఖని మే 30 ,(ప్రజా తీర్పు):**

సింగరేణి ఆర్జీ-1 ఏరియాలోని జీడీకే 11వ ఇంక్లైన్‌లో పిట్ ఇంజనీర్‌గా సేవలందించిన రాందాస్ శనివారం పదవీ విరమణ పొందిన సందర్భంగా గుర్తింపు సంఘం ఏఐటియుసి ఆర్జీ-1 బ్రాంచి ఆధ్వర్యంలో గని పై ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్, బ్రాంచి కార్యదర్శి రంగు శ్రీను రాందాస్ దంపతులకు పూల బొకే అందజేసి శాలువాతో సత్కరించారు. అనంతరం పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేస్తూ, రాందాస్ గారు సింగరేణి సంస్థ అభివృద్ధికి అందించిన సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. ఉద్యోగ జీవితాన్ని విజయవంతంగా పూర్తి చేసిన రాందాస్ దంపతులు శేష జీవితాన్ని ఆనందంగా, ఆరోగ్యంగా గడపాలని ఆకాంక్షించారు. విధి నిర్వహణలో ఆయన చూపిన క్రమశిక్షణ, నిబద్ధత యువ ఉద్యోగులకు ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గని అధికారులు, ఏఐటియుసి నాయకులు సిద్దమల్ల రాజు, నాయిని శంకర్, గొడిశల నరేష్, జాన్ కెనడీ, జక్కుల శ్రీనివాస్, పర్లపెల్లి రామస్వామి తదితరులు పాల్గొని రాందాస్ గారి సేవలను స్మరించుకుంటూ పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపారు.

## ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వం పూర్తిగా విఫలం

- రైతుల కష్టాలను పట్టించుకోవడం లేదు
- సలేంద్ర యాదవ్

**(దుర్గం నగేష్ ప్రజా తీర్పు పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్), మే 30:**




రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, కొనుగోళ్లలో జరుగుతున్న జాప్యంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలంగాణ రాష్ట్రసేన (టీఆర్ఎస్) పెద్దపల్లి జిల్లా ఇన్‌చార్జి సలేంద్ర యాదవ్ ఆరోపించారు.శనివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులు ఎంతో శ్రమించి పండించిన పంటకు గిట్టుబాటు ధర పొందేందుకు తీవ్ర అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తేమ, తాలు పేరుతో ధాన్యం కాంటా వేయడంలో ఆలస్యం చేస్తుండటంతో రైతులు రోజుల తరబడి కొనుగోలు కేంద్రాల వద్దే నిరీక్షించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. దళారులకు ధాన్యం విక్రయిస్తే కనీస మద్దతు ధర లభించడం లేదని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో అమ్మేందుకు రైతులు రోజుల కొద్దీ ఎదురుచూడాల్సి వస్తోందని తెలిపారు. గోనె సంచులు, రవాణా వాహనాల కొరత కారణంగా ధాన్యం తరలింపులో జాప్యం జరుగుతోందని, అకాల వర్షాలతో కొనుగోలు కేంద్రాల్లో నిల్వ చేసిన ధాన్యం తడిసి నష్టపోతుండటంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. ఆరుగాలం శ్రమించి పండించిన పంట కళ్లముందే నష్టపోతుండటంతో రైతులు ఆర్థికంగా కుంగిపోతున్నారని, వ్యవసాయం కోసం చేసిన అప్పులు తీర్చలేక కొందరు ఆత్మబలిదానాలకు కూడా పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రైతుల ప్రాణాలకు, వారి శ్రమకు తగిన విలువ ఇవ్వాలని, వారికి న్యాయం జరిగేలా ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. వరి, మొక్కజొన్న కొనుగోళ్లలో నెలకొన్న అసాధారణ జాప్యాన్ని నివారించి కొనుగోలు ప్రక్రియను తక్షణమే వేగవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు బొల్లం భూమేష్, చిట్టిమల్ల హనుమాన్లు, కల్వల రవీందర్, కళ్ళ తిరుపతి, అంబాల మహేష్, గడ్డం నరసింహులు, బుడిగె మహేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ భద్రత కల్పించాల్సిందే ... ఆగని వీవోఏల నిరసనలు

జక్కుల రాంబాబు,భద్రాద్రి కొత్తగూడెం రూరల్, మే 30(ప్రజా తీర్పు )



అశ్వారావుపేట మండల గ్రామాల్లో మహిళా సంఘాల బలోపేతం నుంచి ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు వరకు ప్రతి పనిని ముందుండి నడిపిస్తున్న తమకు ప్రభుత్వం కనీస గుర్తింపు కూడా ఇవ్వడం లేదంటూ శనివారం నాడు ఐకేపీ, వీఓఏలు (గ్రామ సంఘాల సహాయకులు) తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఆకాశంలో భగభగ మండే సూర్యుడే నేరుగా భూమి మీదకి నిప్పుల వర్షంతో వస్తే ఎలా ఉంటుందో... అంతటి భయంకరమైన భానుడు ఉగ్రరూపంలో ఎండను ఆస్వాదిస్తూ .తమ న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర ఐకేపీ వీఓఏల జేఏసీ ఆధ్వర్యంలో రింగ్ రోడ్ కోడలిలో ఉన్న పాత ఎంపీడీవో కార్యాలయం వద్ద వీఓఏలు నిరవధిక సమ్మె 10రోజులకు చేరుకుంది. నిర్వహించిన నిరసన కార్యక్రమంలో వీఓఏలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.?ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ.. గ్రామాల్లో పని అంతా తమతోనే చేయించుకుంటూ, తమ బతుకుల గురించి మాత్రం ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. గత కొన్ని సంవత్సరాలుగా తాము రాత్రింబవళ్లు సేవలు అందిస్తున్నప్పటికీ కనీస వేతనం కూడా అందడం లేదని వాపోయారు. ప్రస్తుతం వస్తున్న అరకొర వేతనాలతో కుటుంబాలను పోషించలేక, ఆర్థిక ఇబ్బందులతో రోడ్డున పడే పరిస్థితి నెలకొందని కన్నీరుమున్నీరయ్యారు. ఎన్నికల సమయంలో ఎన్నో హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చాక మోసం చేయడం ప్రభుత్వానికి అలవాటుగా మారిందని వారు విమర్శించారు. అందరు వీఓఏల వేతనాలు వెంటనే పెంచి ఉద్యోగ భద్రత కల్పించాలని, అలాగే దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న బకాయిలను తక్షణమే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ?ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలని, లేనిపక్షంలో ఈ పోరాటాన్ని రాష్ట్రవ్యాప్తంగా మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో ఐకేపీ వీఓఏల సంఘం కార్యవర్గ సభ్యులు,పరిసర ప్రాంతాలకు చెందిన వీఓఏలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది



## ఘనంగా సిఐటియు 56వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

(పగడాల రామారావు ప్రజా తీర్పు గార్ల మండల ప్రతినిధి) మే 30

గార్ల: సిఐటియు ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శనివారం సిఐటియూ ఆధ్వర్యంలో స్థానికమండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సిఐటియు కార్యాలయంలో అ సంఘం జెండాను గ్రామపంచాయతీ కార్మికుల సంఘం రాష్ట్ర నాయకులు బండ్ల అప్పిరెడ్డి జెండా నూ ఎగురవేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కందునూరి. శ్రీనివాస్ మాట్లాడుతూ కార్మిక హక్కులను కాలరాసే విధంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకొని వస్తున్నారని తెలిపారు. అందులో భాగంగా 44 కార్మిక చట్టాలను కేవలం నాలుగు కార్మిక కోడ్ లుగా కుదించి కార్మికుల హక్కులను కాలరాస్తున్నారని ఇటువంటి కార్మిక వ్యతిరేక చట్టాలను అమలు కాకుండా సమైక్య పోరాటాలు నిర్వహించాల్సిన బాధ్యత మన అందరిపైన ఉన్నదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో కార్మికులు పి.దాసు, కిరణ్, శేఖర్, నరేష్,శ్రీనివాస్, రామ్ చరణ్, ప్రేమ్ చంద్,వేణుగోపాల్, రాజశేఖర్,ప్రభాకర్, అరవింద్, కొండమ్మ, సుమతి,రాజేష్, దుర్గ, తదితరులు పాల్గొన్నారు




## సీబీఎస్ఈ పరీక్షతో విద్యార్థుల భవిష్యత్తు అయోమయం

బీఎస్పి నియోజకవర్గ ఇన్చార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్

హుస్నాబాద్ మే 30 ప్రజా తీర్పు

నీట్ పరీక్ష రాసిన 22 లక్షల విద్యార్థుల జీవితాలను అయోమయానికి గురి చేసిన సంఘటన మరువకముందే మళ్లీ కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్, ఇంటర్మీడియట్ పరీక్ష పేపర్లు ఒకరికొకరికి తారు మారై ఫలితాలలో మెరిట్ విద్యార్థులు ఫెయిల్ కావడం, తక్కువ మార్కులు రావడం, కొందరి విద్యార్థులకు ఊహించిన దానికంటే ఎక్కువ మార్కులు రావడం కలకలం రేపిందని బీఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జి రవీందర్ గౌడ్ ఆరోపించారు. ఆన్ లైన్ పేపర్ల రీవాల్యుయేషన్ కొరకు నాలుగు లక్షల మంది విద్యార్థులు రివాల్యుయేషన్ కు తాము వ్రాసిన మార్కుల పేపర్లు ఇవ్వాలని ఆన్ లైన్ ఫీజు కూడా చెల్లించడం జరిగిందన్నారు. ఇంత జరుగుతున్న మోడీ ప్రభుత్వంకు చీమ కుట్టినట్టు కూడా లేదన్నారు. ఢిల్లీకి చెందిన 12వ తరగతి విద్యార్థి వేదాంత్ తను రాసిన జవాబు పేపర్ సీబీఎస్ఈ నిర్వహించే బోర్డ్ కు ఆన్ లైన్ స్క్రీన్ మీద నా జవాబు పత్రాలు చూపించాలని కోరితే వేరే పేపర్ అట్టి విద్యార్థికి పంపించడం జరిగిందని,ఇట్టి పేపర్ ను ట్విట్టర్ ఖాతాలో నా సీబీఎస్ఈ పేపర్ మారింది అని పోస్ట్ పెట్టి నాకు న్యాయం చేయాలని కోరడంతో, పోస్ట్ కు సంబంధించి బీజేపీ కార్యకర్తలు నువ్వు పాకిస్తాన్ వాడు అంటూ ఆ 17 ఏళ్ల విద్యార్థిని ని ట్రోలింగ్ తో చాలా వేధింపులకు గురి చేశారు. చివరికి పరీక్ష నిర్వహించే " సి బి ఎస్ ఈ " అధికారులు తప్పు జరిగిందని ప్రకటించారు. బీజేపీ కార్యకర్తలు, పరీక్ష నిర్వహించే అధికారులు కనీసం ఆ విద్యార్థికి క్షమాపణలు కూడా చెప్పలేదు. ఇంత జరిగిన బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయకపోవడం ఈ సంఘటన మోడీ ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిదని, విద్యార్థులకు తప్పకుండా అండగా ఉంటామని బీఎస్పీ పార్టీ పక్షాన తెలిపారు.



## మహిళలు ఆర్థికంగా ఎదగాలి..

జమ్మికుంట మే 30 ప్రజాతీర్పు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 99 రోజుల కార్యాచరణ ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఉమెన్స్ వీక్ కార్యక్రమం శనివారం జమ్మికుంట పట్టణ సమాఖ్య ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మెన్ మొలుగు ప్రశాంత్ కుమార్, కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి, మెప్మా ఇంచార్జి టి.ఏం.సి. మల్లీశ్వరిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగాలని, ఇతరులకు ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉత్తమ సమాఖ్యలు, ఉత్తమ సంఘాలకు పురస్కారం అందించారు. కొత్త సంఘం ఫార్మేషన్, లోన్ మేళా కార్యక్రమం నిర్వహించగా, 16 సంఘాలకు సంబంధించిన 1కోటి 95లక్షల జంబో చెక్ అందించారు. రానున్న రోజుల్లో మహిళా సంఘాల సభ్యులు ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్న మేము అందుకు అన్ని విధాల సహకరిస్తామని వారు అన్నారు. అనంతరం సంఘ సభ్యులు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్త్రీనిధి ఆర్ ఎం మదర్, మేనేజర్ రాజేందర్, మున్సిపల్ కౌన్సిలర్లు కొలుగూరి సురేష్, చుంచు రమాదేవి, చందా రాజు, ఫిరోజ్, పాతకాల మౌనిక, శ్రీపతి స్వర్ణలత, మంద రాధ, ఎగిత సుజాత, దిడ్డి కోమల, సి.ఎల్.అర్పిలు జ్యోతి, మంజుల, పట్టణ సమాఖ్య అధ్యక్ష, కార్యదర్శులు కవిత, గీత, స్వర్ణరేఖ, లావణ్య, టి.ఎల్.ఎఫ్.ఆర్పి, అర్పిలు, పాల్గొన్నారు.

## స్థలం ఇస్తే నూతన ట్రాన్స్ఫారం బిగిస్తాం : సెస్ ఏఏఈ పృథ్వీరాజ్

ఎల్లారెడ్డిపేట, మే 30 (ప్రజా తీర్పు)



రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని పాత బస్టాండ్ ప్రాంతంలో వోల్టేజ్ సమస్యల వల్ల తరచూ విద్యుత్కు అంతరాయం కలుగుతుందని పాత బస్టాండ్ నుంచి అంబేద్కర్ వరకు ఎవరైనా స్థలం ఇచ్చినట్లయితే నూతన ట్రాన్స్ఫారం బిగిస్తానని సెస్ ఏ ఏ ఈ పృథ్వీరాజ్ తెలిపారు. పోలీస్ స్టేషన్ లో ఉన్న ఒకే ట్రాన్స్ఫారం పైన సుమారు మూడు ట్రాన్స్ఫర్ లోడ్ నడుస్తుందని దానివల్ల తరచూ అంతరాయం కలుగుతూ విద్య వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు మా దృష్టికి వచ్చింది అన్నారు.పాత బస్టాండ్ నుంచి అంబేద్కర్ వరకు ఎవరైనా స్థలం ఇస్తే నూతన ట్రాన్స్ఫర్ బిగిస్తామని తెలిపారు.



## చివరి గింజ కొనేవరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వెంటాడుతాం

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి విమర్శ

(దుర్గం నగేష్ ప్రజా తీర్పు పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్), మే 30:

జిల్లాలో ధాన్యం సేకరణ ప్రక్రియలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, రైతులు పండించిన చివరి గింజ కొనుగోలు చేసే వరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి హెచ్చరించారు. శనివారం పెద్దపల్లిలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర నాయకుడు గొట్టెముక్కుల సురేష్‌రెడ్డితో కలిసి ఆయన మాట్లాడారు. జిల్లాలో సాగు విస్తీర్ణం, పంట దిగుబడులను ముందస్తుగా అంచనా వేయడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని, దీనికి స్థానిక ప్రజాప్రతినిధులు కూడా బాధ్యత వహించాలని అన్నారు. బీజేపీ చేపట్టిన రైతు భరోసా యాత్ర ప్రభావంతోనే ప్రభుత్వం స్పందించి ధాన్యం తరలింపునకు లారీలు సమకూర్చి కొనుగోళ్లను వేగవంతం చేసే ప్రయత్నం చేస్తోందని పేర్కొన్నారు. ఇంకా జిల్లాలో సుమారు 50 శాతం ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్దే నిల్వ ఉందని, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ధాన్యం తరలింపునకు ఇటుక బట్టీల లారీలను కూడా వినియోగించాలని సూచించారు. ధాన్యం కొనుగోళ్లకు అవసరమైన గోనె సంచులు, సుత్తి తాళ్లు, ఇతర సామగ్రిని కేంద్ర ప్రభుత్వం సమకూరుస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం కొనుగోళ్ల నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు.

### డీఫాల్ట్ రైస్‌మిల్లులకు అనుమతులపై ప్రశ్న

జిల్లాలో సుమారు 360 రైస్‌మిల్లులు ఉండగా, వాటిలో దాదాపు 70 మిల్లులు డీఫాల్టర్లుగా ఉన్నాయని, వారి వద్ద రూ.700 కోట్ల వరకు బకాయిలు ఉన్నాయని సంజీవరెడ్డి ఆరోపించారు. అటువంటి మిల్లులను బ్లాక్‌లిస్ట్‌లో పెట్టాల్సి ఉండగా, తిరిగి వారికి ధాన్యం సేకరణ అనుమతులు ఇవ్వడం వెనుక కారణాలేమిటని ప్రశ్నించారు. ధాన్యం తూకాల్లో అక్రమాలు జరుగుతున్నాయని, రైతులు ఫిర్యాదు చేస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించడం లేదని విమర్శించారు. రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలని, లేకపోతే బీజేపీ ఆధ్వర్యంలో మరిన్ని ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు బెజ్జంకి దిలీప్‌కుమార్, శివంగారి సతీష్, కందుల శ్రీనివాస్, భూతగడ్డ రాజ్‌కుమార్, కాసనగొట్టు విజయ్, రామగిరి అఖిల్, మిట్టపల్లి ప్రవీణ్‌కుమార్, వెంకటకృష్ణ, రాకేష్, వంశీ పాల్గొన్నారు.

## వేసవితాపం నుంచి జాగ్రత్తగా ఉండండి.: కేఎల్ఆర్

(వై యాదగిరి ప్రజాతీర్పు మహేశ్వరం రిపోర్టర్) మే.30

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండలంలోని తుక్కుగూడ ఆఫీసులో కేఎల్ఆర్ మాట్లాడుతూ..మధ్యాహ్నం బయటకు రాకుండా ఉండండి నీళ్లు, కొబ్బరి నీళ్లు, మజ్జిగ, నిమ్మరసం వెంట తీసుకెళ్లండి ఎండ తీవ్రత ఎక్కువగా ఉండే సమయంలో బయటకు రావొద్దని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి సూచించారు. స్కూళ్లకు కూడా వేసవిని దృష్టిలో పెట్టుకుని సెలవుల పెంపు, 48 రోజుల పాటు సెలవులు ఇచ్చిందన్నారు. మరో వారం పాటు ఎండలు మండే అవకాశం ఉందన్నారు కిచ్చెన్న.మాజీ లెక్చరర్ లక్ష్మారెడ్డి జాగ్రత్తలు- సూచనలు మధ్యాహ్నం అత్యవసరం అయితేనే బయటకు రావాలి. వెంట నీళ్లు, మజ్జిగ, నిమ్మరసం, కొబ్బరినీళ్లు తీసుకెళ్లాలి.ఎక్కువగా ఓఆర్ఎస్ వాటర్ తాగండి- కూల్ డ్రింక్స్, టీ, కాఫీలకు దూరంగా ఉండండి. పండ్లకు ప్రధానం ఇవ్వండి -- మసాల ఫుడ్, ఆల్కహాల్ ను తగ్గించండి.తెల్లని కాటన్ వస్త్రాలకు, గొడుగు, టోపి, సన్ గ్లాసెస్ తప్పనిసరిగా వాడండి. పిల్లలు, వృద్ధులను బయటకు తీసురావొద్దు.వడదెబ్బ తగలకుండా మరికొన్నాళ్లు జాగ్రత్తలు తీసుకొండి.పెంపుడు జంతువులను కూడా చల్లటి ప్రాంతంలో ఉంచండి.

## నిబంధనల ప్రకారం ధాన్యం దిగుమతి చేయాలి

జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు

(వి, వెంకటేష్, ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) మే 30



మంచిర్యాల జిల్లాలో కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల వద్ద నుండి కొనుగోలు చేసి కేటాయించబడిన రైస్ మిల్లులు, గోదాములకు తరలించబడిన ధాన్యం దిగుమతి ప్రక్రియ నిబంధనల ప్రకారం చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. శనివారం జిల్లాలోని జైపూర్ మండలం రసూల్ పల్లి లోని బి వై ఎస్ రైస్ మిల్లును మండల తహసిల్దార్ వనజా రెడ్డితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాట్లాడుతూ ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి వరి ధాన్యం కొనుగోలు చేపట్టి కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులు, గోదాములకు తరలించడం జరుగుతుందని తెలిపారు. రైస్ మిల్లులు, గోదాములకు తరలించబడిన ధాన్యం దిగుమతిని వేగవంతంగా చేపట్టాలని తెలిపారు. ధాన్యం దిగుమతికి సరిపడా హమాలీలను సమకూర్చుడం జరిగిందని, ధాన్యం దిగుమతి త్వరితగతిన పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా అదనపు కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా పౌర సంబంధాల అధికారి బ్రహ్మ రావు, లక్షెట్టిపేట మండల తహసీల్దార్ దిలీప్ కుమార్, ఎ.పి.ఎం., ఐ.కె.పి. గుత్తిదారు లతో ధాన్యం కొనుగోలుపై సమీక్ష నిర్వహించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## వీవోఏల డిమాండ్లు పరిష్కరించాలంటూ వినూత్న ఆందోళన

ఖానాపూర్, మే 30(ప్రజా తీర్పు ప్రతినిధి):

తమ న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరుతూ నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణ కేంద్రంలో వీవోఏలు చేపట్టిన నిరవధిక సమ్మె 13వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సుమారు 30 మంది వీవోఏలు మోకాళ్లపై కూర్చొని వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు.వీవోఏలకు కనీస వేతనంగా నెలకు రూ.20 వేల వేతనం అమలు చేయాలని, సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి హెచ్ఆర్ పాలసీని వర్తింపజేయాలని వారు డిమాండ్ చేశారు. అలాగే అర్హత కలిగిన వారికి సీసీలుగా పదోన్నతులు కల్పించాలని, విధుల నిర్వహణ కోసం క్యాబ్ లేదా ఇంటర్నెట్ సౌకర్యం అందించాలని కోరారు.అదేవిధంగా జీవో నంబర్ 58లో ఉన్న లోపాలను సవరించి తమ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.డిమాండ్లు నెరవేరే వరకు తమ ఆందోళన కొనసాగుతుందని వీవోఏలు స్పష్టం చేశారు.

# సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమం మరియు BLA ఎంపికపై కుత్బుల్లాపూర్ నియోజకవర్గ సమావేశం

బహదూర్ పల్లి మే 30 (ప్రజా తీర్పు)



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమం మరియు దీూూ (బూత్ లెవల్ ఏజెంట్) ఎంపికను పురస్కరించుకుని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం కుత్బుల్లాపూర్‌లోని మేకల వెంకటేశ్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశానికి లికుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడంలో దీూూల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. ప్రతి బూత్ స్థాయిలో పార్టీ నిర్మాణాన్ని పటిష్టం చేసి, ప్రజల సమస్యలను తెలుసుకుంటూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, ముల్కాజిగిరి పార్లమెంట్ కో-ఆర్డినేటర్ తోటకూర వజ్రేష్ యాదవ్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ూూూ కో-ఆర్డినేటర్ వి. మిథున్ రెడ్డి పాల్గొని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని బూత్ స్థాయి నుంచి మరింత బలోపేతం చేయడానికి ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. రాబోయే కార్యక్రమాలను విజయవంతం చేయడంతో పాటు ప్రజలతో నిరంతరం మమేకమవుతూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి భూపతి రెడ్డి,మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్,, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా గ్రంథాలయం చైర్మన్ బొంగురురి శ్రీనివాస్ రెడ్డి టీపీసీసీ ప్రోటోకాల్ వైస్ చైర్మన్ బొంగునూరి కిషోర్ రెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు ఆర్ లక్ష్మి,మరియు నియోజకవర్గంలోని సీనియర్ కాంగ్రెస్ నాయకులు, డివిజన్ల నాయకులు, దీూూలు, పార్టీ ముఖ్య కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తీవ్ర ఎండల్లో సింగరేణి కార్మికుల ప్రాణాలు పణంగా.. షిఫ్ట్ సమయాలు వెంటనే తగ్గించాలి..

## బిజెపి నాయకులు మొలుమూరి శ్రీనివాస్

**రామగిరి, మే-30(ప్రజాతీర్పు)**



రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతున్న తీవ్రమైన ఎండలు, హీట్‌వేవ్ పరిస్థితుల నేపథ్యంలో సింగరేణి కార్మికులు ప్రాణాలను పణంగా పెట్టి విధులు నిర్వహిస్తున్నారని బిజెపి నాయకులు మరియు ఎంపిటిసి ల ఫోరం మాజీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి సంవత్సరం వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని సింగరేణి యాజమాన్యం షిఫ్ట్ సమయాల్లో మార్పులు చేసేదని, అయితే ఈ సంవత్సరం ఇప్పటి వరకు అలాంటి నిర్ణయం తీసుకోకపోవడం కార్మికుల్లో ఆందోళన కలిగిస్తోందన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారంలో గుర్తింపు సంఘం, ప్రాథమిక సంఘాలు పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించారు. ప్రస్తుతం బొగ్గుగని ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 45 డిగ్రీల సెల్సియస్‌కు పైగా నమోదవుతున్నాయని, ముఖ్యంగా ఓపెన్‌కాస్ట్ గనుల్లో బొగ్గు నిల్వలు, నల్లని ఉపరితలాలు, అధిక ఉష్ణ ఉద్గారాల కారణంగా సాధారణ ఉష్ణోగ్రత కంటే 4 నుంచి 5 డిగ్రీలు అధికంగా ఉండి కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. మధ్యాహ్నం 1 గంట నుంచి 4 గంటల వరకు విధులు నిర్వహించడం వల్ల వడదెబ్బ, డీహైడ్రేషన్, తీవ్ర అలసట వంటి ఆరోగ్య సమస్యలు పెరిగే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. కార్మికుల ఆరోగ్యం కంటే ఉత్పత్తికే ప్రాధాన్యత ఇస్తే భవిష్యత్తులో తీవ్రమైన పరిణామాలు ఎదురయ్యే అవకాశం ఉందన్నారు. అందువల్ల సింగరేణి యాజమాన్యం వెంటనే స్పందించి మొదటి షిఫ్ట్‌ను ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పరిమితం చేయాలని, రెండో షిఫ్ట్‌ను సాయంత్రం 4 గంటలకు ప్రారంభించేలా సవరించాలని డిమాండ్ చేశారు. అలాగే జనరల్ షిఫ్ట్ ఉద్యోగులకు మధ్యాహ్నం వేళల్లో బహిరంగ పనులు తగ్గించే చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతి పని ప్రదేశంలో చల్లని తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, వైద్య సదుపాయాలు అందుబాటులో ఉంచాలని కోరారు. దేశానికి విద్యుత్ ఉత్పత్తిలో కీలక పాత్ర పోషిస్తున్న సింగరేణి కార్మికుల ఆరోగ్యం, భద్రతకు యాజమాన్యం అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. వేసవి కాలం ముగిసే వరకు ప్రత్యేక చర్యలు తీసుకుని షిఫ్ట్ సమయాలను సవరించాలని, లేకపోతే కార్మిక సంఘాలు, ప్రజా ప్రతినిధులతో కలిసి ఉద్యమ కార్యాచరణ ప్రకటించే పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సెంటనరీ కాలనీ పట్టణ అధ్యక్షుడు తీగల శ్రీధర్, మెరుగు శ్రీకాంత్, దొంతుల సురేష్, కమలాకర్ పాల్గొన్నారు.



# జపాన్ మామిడిని పండించి ప్రత్యేక గుర్తింపు పొందిన సత్యం

**ఖానాపూర్, మే 30(ప్రజా తీర్పు ప్రతినిధి):**

ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన మామిడి రకాలలో ఒకటైన మియాజాకీ మామిడి పండ్లను విజయవంతంగా సాగు చేసి నిర్మల్ జిల్లా కడెం మండలం నవాబుపేటకు చెందిన ఆయుర్వేద వైద్యుడు రాపల్లి సత్యం అందరి ప్రశంసలు అందుకుంటున్నారు.తన ఆశ్రమ ప్రాంగణంలో ఔషధ మొక్కలతో పాటు వివిధ రకాల పండ్ల మొక్కలను పెంచుతున్న ఆయన, రెండేళ్ల క్రితం జపాన్‌కు చెందిన మియాజాకీ మామిడి మొక్కలను కొనుగోలు చేసి నాటారు. వాటిలో ఆరు మొక్కలను సంరక్షించి ఈ ఏడాది పండ్లు కాయించేలా చేశారు.ప్రస్తుతం ఈ మియాజాకీ మామిడి పండ్లను చూసేందుకు వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు ఆశ్రమానికి వస్తున్నారు.అంతర్జాతీయ మార్కెట్లో భారీ ధర పలికే ఈ రకం మామిడి సాగు మన ప్రాంతంలోనూ సాధ్యమేనని, రైతులు ఈ పంటపై దృష్టి సారిస్తే మంచి ఆదాయం పొందే అవకాశం ఉందని రాపల్లి సత్యం తెలిపారు.



# మహేశ్వరం నియోజకవర్గంలో కుప్పలు కుప్పలుగా దొంగ ఓట్లను గుర్తించిన శ్రీరాములు అందెల

## రోహింగ్యాల ఓట్లను సైతం గుర్తించిన శ్రీరాములు అందెల

**(వై యాదగిరి ప్రజాతీర్పు మహేశ్వరం రిపోర్టర్) మే.30**

మహేశ్వరం నియోజకవర్గం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని పహాడీ షరీఫ్, షహీన్ నగర్, జల్ పల్లి డివిజన్ లలో కుప్పలు కుప్పలుగా దొంగ ఓట్లు ఉన్నాయని రోహింగ్యాల ఓట్లను సైతం గుర్తించామని... కేవలం 26 బూత్ లలో 9960 ఓట్లను గుర్తించామని.... గుర్తించినటువంటి దొంగ ఓట్లను తొలగించాలని కోరుతూ ఈరోజు మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు గారు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి గారిని కలిసి వినతి పత్రం తోపాటు గుర్తించినటువంటి దొంగ ఓట్ల జాబితాను అందజేశారు. ఈ సందర్భంగా శ్రీరాములు గారు మాట్లాడుతూ ఒక్క ఓటు రెండు మూడు సార్లు ఒకే బూత్ లో ఉన్నాయని, తండ్రికి సంబంధం లేకుండా తల్లికి సంబంధం లేకుండా 18 నుండి 25 సంవత్సరాల సింగిల్ ఓట్లు కుప్పలు కుప్పలుగా ఉన్నాయని...అలాగే హిందువుల ఇండ్లపై ఆ ఇంటికి సంబంధం లేని ఒక వర్గానికి చెందిన ఓట్లు ఉన్నాయని, బాలాపూర్ లోని రాయల్ కాలనీ కి సంబంధించిన 392, 393 బూత్ లలో అక్రమంగా నివసిస్తున్న రోహింగ్యాలకు కూడా ఓట్లు ఉన్నాయని వాటిని కూడా గుర్తించామని పేర్కొన్నారు. అన్నిటికంటే విచిత్రం తండ్రికి 41 సంవత్సరాలు ఉంటే కూతురికి 39 సంవత్సరాలు ఉండడం ఇలాంటి ఓట్లు కూడా గుర్తించామని కలెక్టర్ గారికి వివరించామని తెలిపారు. వచ్చేనెల 25 న ఎస్ ఐ ఆర్ ప్రారంభం కానున్న నేపథ్యంలో ఈ దొంగ ఓట్లపై ప్రత్యేక శ్రద్ధ వహించి బిఎల్ఓ లతో పూర్తి విచారణ జరిపించి ఈ దొంగ ఓట్లు తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దేవేందర్ రెడ్డి గారు మహేశ్వరం నియోజకవర్గ బిజెపి దీూా-2 అంబోజి శ్రీనివాస్ గారు, బిజెపి సీనియర్ నాయకులు పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి గారు ,మాజీ కౌన్సిలర్ రాజమోనీ రాజు ముదిరాజ్ పాల్గొన్నారు.



# మహేశ్వరం పోలీస్‌స్టేషన్‌ని సందర్శించిన సీపీ తరుణ్ జోషి

**(వై యాదగిరి ప్రజాతీర్పు మహేశ్వరం రిపోర్టర్) మే. 30**

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను ఫ్యూచర్ సిటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ తరుణ్ జోషి శనివారం పోలీస్ స్టేషన్ ని సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలను పరిశీలించిన ఆయన, పోలీస్‌స్టేషన్‌లో నమోదవుతున్న వివిధ కేసుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. సీపీ వెంట ఫ్యూచర్ సిటీ డీసీపీ నారాయణ రెడ్డి, మహేశ్వరం ఎస్‌హెచ్‌వో, సీఐ రాఘవేందర్ రెడ్డి పాల్గొన్నారు. స్టేషన్‌లో నిర్వహిస్తున్న రికార్డులు, కేసుల దర్యాప్తు పురోగతి, పెండింగ్ కేసుల స్థితిగతులు, ప్రజలకు అందిస్తున్న సేవలపై సీపీ సమీక్ష నిర్వహించారు. కేసుల దర్యాప్తులో వేగం పెంచి, బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను సకాలంలో స్వీకరించి, వాటిని పారదర్శకంగా పరిష్కరించాలని, పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ప్రతి ఒక్కరితో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సిబ్బందికి సూచించారు. నేరాల నియంత్రణతో పాటు శాంతిభద్రతల పరిరక్షణకు మరింత కృషి చేయాలని ఆదేశించారు. పోలీస్‌స్టేషన్‌లో నమోదవుతున్న కేసులను ఎప్పటికప్పుడు సమీక్షించి, దర్యాప్తును త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు న్యాయం చేయడమే ప్రధాన లక్ష్యంగా పనిచేయాలని సీపీ తరుణ్ జోషి పేర్కొన్నారు. ఈ తనిఖీల సందర్భంగా పోలీస్‌స్టేషన్ పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేసిన ఆయన, ప్రజల విశ్వాసాన్ని మరింత పెంచే విధంగా సేవలు అందించాలని సూచించారు. ఈ యొక్క కార్యక్రమంలో ఎస్సైలు ప్రసాద్,రాఘవేందర్, ధనుంజయ్, కానిస్టేబుల్స్ సిబ్బంది పాల్గొన్నారు.



# కాంగ్రెస్ నాయకుడి కుటుంబానికి బీఆర్ఎస్ నేత హరీష్ రెడ్డి ఆర్థిక సాయం

## పార్టీలకు అతీతంగా సేవాభావం ఉండాలి: వ్యాళ్ల హరీష్ రెడ్డి

**గోదావరిఖని, మే 30 ( ప్రజా తీర్పు):**

రాజకీయాలకు అతీతంగా ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు వ్యాళ్ల హరీష్ రెడ్డి అన్నారు. ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన కాంగ్రెస్ పార్టీ 57వ డివిజన్ అధ్యక్షుడు గులాబ్ ముస్తఫా (అబ్బు) కుటుంబాన్ని శనివారం ఆయన పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గోదావరిఖని తిలక్‌నగర్‌కు చెందిన కాంగ్రెస్ నాయకుడు గులాబ్ ముస్తఫా ఇటీవల ఆకస్మికంగా మృతి చెందగా, వ్యాళ్ల హరీష్ రెడ్డి పార్టీ నాయకులతో కలిసి ఆయన నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా వ్యాళ్ల హరీష్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందజేసి తన మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాజకీయ భేదాభిప్రాయాలు పక్కనపెట్టి అవసర సమయంలో ఒకరికి ఒకరు అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. మృతుని కుటుంబానికి సమాజంలోని ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు అందించాలని కోరారు. తమ ఫౌండేషన్ తరఫున కుటుంబానికి చేయూత అందించడం బాధ్యతగా భావించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జహీద్ పాషా, పోలాడి శ్రీనివాసరావు, బూరుగు వంశీకృష్ణ, చొప్పరి శ్రీనివాస్, పర్ష స్వాతి, రాజకుమార్, కదర్ల శ్రీధర్, టాటా మ్యాజిక్ సది, సార్ల ఉదయ్, కొండ సురేష్, జక్కుల ప్రేమ్ కుమార్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.




# అంగన్వాడి కేంద్రాల్లో అమ్మ మాట-అంగన్వాడి బాట

**చిగురుమామిడి మే 30 ప్రజాతీర్పు**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని అంగన్వాడీ కేంద్రంలో అమ్మ మాట-అంగన్వాడీ బడి బాట కార్యక్రమం సర్పంచ్ ఆకవరం భవాని శివప్రసాద్ అధ్యక్షతన శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ భవాని మాట్లాడుతూ... అంగన్వాడి స్కూల్లో మూడేళ్లు నిండిన చిన్నారుల నమోదును పెంచడానికి చేపట్టిన ప్రత్యేక కార్యక్రమమే 'అమ్మ మాట.. అంగన్‌వాడీ బాట అని అన్నారు.ఈ కార్యక్రమం ద్వారా మూడేళ్లు నిండిన అర్హులైన పిల్లలను అంగన్వాడీలలో చేర్పించడానికి తల్లులకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు.తల్లులతో పిల్లలను అంగన్వాడీకి పంపించాలని,అంగన్వాడీ కేంద్రంలో అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు.అంగన్వాడీ పిల్లలకు యూనిఫామ్ లను పంపిణీ చేశారు.ప్రిస్కూల్ పిల్లలకు సర్టిఫికెట్స్ ఇవ్వడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ విజయలక్ష్మి రాజు యాదవ్,ఐసిడిఎస్ సూపర్వైజర్ ఇశ్రత్ సుల్తానా,వార్డ్ సభ్యులు రాకం అంజవ్వ,అంగన్వాడీ టీచర్లు పన్యాల అనురాధ, గొల్లపల్లి ధనలక్ష్మి,ఉల్లెంగుల ఇందిర,బెజ్జంకి సంపూర్ణ,పిల్లలు, పిల్లల తల్లులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం కమనీయం రమణీయం

**ఎల్లారెడ్డిపేట, మే 30 (ప్రజా తీర్పు)**



రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ గ్రామ వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారి కల్యాణం కమనీయం రమణీయంగా జరిగింది. గ్రామ శివారులో వెంకటేశ్వర నిర్మించి నేటికీ 41 రోజు అవుతున్నందున ఆలయ కమిటీ సభ్యులు వేద బ్రాహ్మణులచే శ్రీదేవి భూదేవి సమేత శ్రీ స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణానికి గ్రామ నలుమూల ప్రాంతాల నుంచి వందల సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకొని కళ్యాణం తిలకించి కానుకలు ఒడిబియ్యం సమర్పించి స్వామివారి కృపకు పాతులయ్యారు.ఆలయ కమిటీ సభ్యులు అన్నప్రసాదం,సాయంత్రం అల్పాహారం భక్తులకు వితరణ చేశారు.



# స్మశానవాటిక రహదారిపై అడ్డుగా పడిన విద్యుత్ స్తంభాల తొలగింపు

**ఖానాపూర్, మే 30(ప్రజా తీర్పు ప్రతినిధి):**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలో ఇటీవల కురిసిన ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాల కారణంగా గోదావరి నది తీరం సమీపంలోని స్మశానవాటికకు వెళ్లే రహదారిపై విద్యుత్ స్తంభాలు, చెట్ల కొమ్మలు విరిగి పడడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.ఈ సమస్యపై స్పందించిన నిర్మల్ జిల్లా డీసీసీ ఉపాధ్యక్షుడు, ఖానాపూర్ మాజీ మున్సిపల్ చైర్మన్,11వ వార్డు కౌన్సిలర్ రాజుర సత్యం ఆధ్వర్యంలో శనివారం విద్యుత్ శాఖ అధికారులు, మున్సిపాలిటీ సిబ్బంది కలిసి రహదారిని అడ్డుకున్న విద్యుత్ స్తంభాలు, చెట్ల కొమ్మలను తొలగించారు.ఈ సందర్భంగా రాజుర సత్యం మాట్లాడుతూ, మూడు రోజులుగా ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయం తమ దృష్టికి రావడంతో వెంటనే అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకున్నామని తెలిపారు.ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన చర్యలు కొనసాగిస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు నిమ్మల రమేష్, గుమ్ముల అశోక్, గొర్రె గంగాధర్, జమాల్, మేష సతీష్, ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం, అంకం మహేందర్,నాయకులు కస్తూరి మహేందర్, జక్కుల మహేందర్, మున్సిపాలిటీ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆరుగురు పిల్లలుంటే ఓటు హక్కు కట్!.. యూపీలో ఈసీ సొంత నిబంధనలు

ఆరుగురు అంతకన్నా ఎక్కువ మంది సంతానం కలిగి ఉన్న పౌరుల ఓటు హక్కును తొలగించ వచ్చా? అంటే తొలగించవచ్చుననే అంటున్నారు యూపీలోని ఎన్నికల అధికారులు. మీకు ఆరుగురు పిల్లలున్నారా అంటూ ఈసీ ఈ ఏడాది జనవరి 6న వారణాసి కంటోన్మెంట్ పరిధిలోని సోనుగిరీ (35)కి నోటీస్ పంపింది. అతను అవునని సమాధానం ఇవ్వడంతో తుది జాబితాలో అతని పేరును తొలగించారు. ఇలాంటి కారణంతో నియోజకవర్గంలోని 20 బూత్‌ల పరిధిలో వేలాది మంది పేర్లను తొలగించినట్టు నేషనల్ హెరాల్డ్ తన అధ్యయనంలో పేర్కొంది.

# చివరి దశకు చేరిన మేడిగడ్డ డ్రిల్లింగ్ పనులు కేఎల్ఆర్

- అధికారులు, కేఎల్ఆర్ ఇండస్ట్రీస్ సిబ్బందితో మాట్లాడిన కిచ్చెన్న
- ఫిల్లర్ పక్కన ఇసుక, మట్టి నమూనా పరీక్షలపై కేఎల్ఆర్ ఆరా

**(వై యాదగిరి ప్రజాతీర్పు మహేశ్వరం రిపోర్టర్) మే.30**



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే కిచెన్ అన్న గారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ....కాళేశ్వరం ప్రాజెక్ట్ లోని మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం మట్టి నమూనా పరీక్షలు, డ్రిల్లింగ్ పనులు వేగంగా కొనసాగిస్తున్నారు. మేడిగడ్డ కార్యాలయంలో డీఈ, ఈఈలు, ఇతర ప్రాజెక్టు అధికారులతో కె ఎల్ ఆర్ ఇండస్ట్రీస్ అధినేత మాట్లాడారు. ప్రాజెక్టు వద్ద జరుగుతున్న ఇసుక తొలగింపు, మట్టినమూనా పరీక్షలను కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా 2018లో జరిగిన బ్యారేజీ నిర్మాణం, గతంలో చేసిన మట్టి పరీక్షలను వివరించారు. 2020లో రెండు లీకులను గుర్తించామని అధికారులు కేఎల్ఆర్ కు వివరించారు. బ్యారేజీ మొత్తంలో 505 బోర్ హోల్స్ 15 -- 30 మీటర్ల వేయాల్సింది. మట్టి నమూనా పరీక్షలు పూర్తయిన తర్వాత హోల్స్ లో సిమెంట్ ఫిల్లింగ్ చేస్తామని కిచ్చెన్న తెలిపారు. మరో రెండు, మూడు రోజుల్లో డ్రిల్లింగ్ పనులు, మట్టి పరీక్షలు పూర్తి చేసి ప్రభుత్వానికి నివేదిక ఇస్తామని లక్ష్మారెడ్డి తెలిపారు. మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం మట్టి పరీక్షలపై శాస్త్రీయ నివేదిక, జియో టెక్నికల్ టెస్టుల పూర్తయ్యాక సిమెంట్ ఫిల్లింగ్ చేస్తారని కిచ్చెన్న చెప్పారు.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020